# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 7

శనివారం, జులై 8, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఆర్టీసీ ‘టి9 టికెట్’ సమయాల్లో మార్పు

### ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వర్తింపు

**హైదరాబాద్, జులై 7(వాయిస్ టుడే):** గ్రామీణ, పట్టణ ప్రయాణికులకు ఆర్థికభారం తగ్గించేందుకు టీఎస్ ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చిన ‘టి9 టికెట్’ సమయాల్లో మార్పులు చేసింది. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఈ టికెట్ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వర్తిస్తుందని ప్రకటించింది. గతంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే - మిగతా 2లో

## తెలంగాణ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జిగా ప్రకాశ్ జావడేకర్

**న్యూఢిల్లీ/హైదరాబాద్, జులై 7(వాయిస్ టుడే):** త్వరలో ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాలకు బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జులను నియమించింది. తెలంగాణ బాధ్యతలను మాజీ కేంద్ర మంత్రి, రాజ్య సభ సభ్యుడు ప్రకాశ్ జావడేకర్‌కు అప్పగిస్తూ శుక్రవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నిర్ణయం తీసుకున్నారు. సహ ఇన్‌చార్జిగా ఇప్పటికే రాష్ట్ర సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జిగా - మిగతా 2లో

# ‘విజయ సంకల్ప’ సభకు సర్వం సిద్ధం

- ముఖ్య అతిథిగా పాల్గొననున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ
- ఆర్ట్స్ కళాశాల మైదానంలో పూర్తయిన ఏర్పాట్లు
- మామునూరు ఎయిర్‌స్ట్రిప్ నుంచి రోడ్డు మార్గంలో రాక
- భద్రకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**హనుమకొండ, జులై 7(వాయిస్ టుడే):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాకకు సర్వం సిద్ధమైంది. నగరం సుందరంగా ముస్తాబైంది. ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధాని రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రైల్ మాన్యుఫ్యాక్చర్ యూనిట్‌కు, రెండు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్న ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు బీజేపీ శ్రేణులు ఆతృతతో ఎదురుచూస్తుండగా, వరంగల్ ప్రజల చిరకాల వాంఛ అయిన కోచ్ ఫ్యాక్టరీ లేకుండా రావడమేమిటంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు నిరసన ధ్వనులు వినిపిస్తున్నాయి. దీంతో నగరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధాని పర్యటనను బహిష్కరిస్తున్నట్టు బీఆర్ఎస్ ప్రకటిం చింది. నిరసన ప్రదర్శనలు చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. దీంతో పోలీసులు పలువురు ముఖ్యనేత లను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. కొందరిని గృహనిర్బంధం చేశారు. దీనితో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.

**ప్రదాని పర్యటన ఇలా..**

శనివారం ఉదయం 10.15 గంటలకు మామునూరు విమానాశ్రయంలో హెలీకాప్టర్ - మిగతా 2లో



# మోదీ టూర్‌ను బహిష్కరిస్తున్నాం : మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, జులై 7(వాయిస్ టుడే):** తెలంగాణ పుట్టుకను అవమానించి, అడుగడుగునా తెలంగాణ ప్రగతికి అడ్డం పడుతున్న ప్రధాని నరేంద్రమోదీ.. శనివారం వరంగల్‌లో నిర్వహించే శంకుస్థాపన సభను బహిష్కరిస్తున్నట్టు ఐటీ, పురపాలక శాఖల మంత్రి కే తారకరామారావు ప్రకటించారు. కాజీపేటకు కోచ్‌ఫ్యాక్టరీ ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఒక రిపేర్ షాప్‌ను, వ్యాగన్ తయారీ యూనిట్‌ను పెట్టడం అన్యాయమని మండిపడ్డారు. ఈ సమావేశానికి తాము వెళ్లబోవడం లేదని స్పష్టంచేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ‘2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచి తెలంగాణ పుట్టుకను అవమానించిన వ్యక్తి మోదీ. రాష్ట్రంపై నరనరాన విషం నింపుకున్న వ్యక్తి ఆయన. తల్లిని చంపి బిడ్డను బతికించారని వ్యాఖ్యానించి తెలంగాణ పుట్టుకనే అవమానించిన దుర్మార్గపు ప్రధానమంత్రి. సమాజంలో మతం పేరిట మంటలు పెట్టి చలికాచుకోవాలని చూసే వ్యక్తి. గుజరాత్‌లోని దబోద్‌లో ఏడాదిన్నర కిందట రూ.20 వేల కోట్లతో లోకోమోటివ్ కోచ్ ఫ్యాక్టరీ పెడతామని రైల్వే శాఖ ప్రకటిస్తే, మోదీ స్వయంగా వెళ్లి శంకుస్థాపన చేశారు. కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ హామీకి మాత్రం మంగళం పాడారు. మొత్తం రైలునే ఇక్కడ తయారు



చేస్తామని నాడు చెప్పి.. ఇప్పుడేమో కేవలం రూ.521 కోట్లతో ఒక రిపేర్ షాప్‌ను, ఒక వ్యాగన్ షాప్‌ను పెట్టేందుకు వస్తున్నారు. అందుకే ఆయన పర్యటనకు ఎవరూ వెళ్లకూడదని నిర్ణయించుకున్నాం’ అని తెలిపారు.

విభజన చట్టంలోని ఒక్క హామీని కూడా అమలు చేయని ప్రధాని, ఈ రోజు ఏ ముఖం పెట్టుకొని తెలంగాణకు వస్తున్నారని మంత్రి కేటీఆర్ నిలదీశారు. ‘నీ రాష్ట్రం గుజరాత్‌లోరూ.20 వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ పెట్టి.. తెలంగాణకు 521 కోట్ల ముష్టి ఇచ్చి చేతులు దులుపుకొంటామంటే కుదరదు’ అని తేల్చిచెప్పారు. తెలంగాణకు కేంద్రం ఇవ్వకపోయినా మేధా అనే కంపెనీ వెయ్యి కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ పెట్టిందని గుర్తు చేశారు. ఒక ప్రైవేట్ సంస్థ రూ.వెయ్యి కోట్లు వెచ్చిస్తే.. మోదీ ప్రభుత్వం మాత్రం రూ.521 కోట్లతో ఏదో పెడుతున్నామంటే నమ్మడానికి తెలంగాణ ప్రజలు పిచ్చోళ్లు కాదని స్పష్టం చేశారు. ‘మోదీ పర్యటిస్తున్న వరంగల్‌లోనే గిరిజన వర్సిటీ కోసం నేను, మంత్రి సత్యవతి కలిసి 360 ఎకరాల స్థలాన్ని సేకరించి కేంద్రానికి అప్పగించాం. తొమ్మిదేండ్ల కింద విభజన చట్టంలో కేంద్రం ఇచ్చిన ఈ హామీ నెరవేర్చకుండా మోదీ ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారు? మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెడతామని చెప్పి ప్రజలను మోసం చేసింది మీరు కాదా? కోచ్ ఫ్యాక్టరీ హామీని తుంగలో తొక్కి, తొమ్మిదేండ్ల పుణ్యకాలం అయిపోయాక ఇప్పుడు వచ్చి తూతూ మంత్రంగా ఫ్యాక్టరీ పెట్టి బయటపడతామంటే ప్రజలు నమ్మరు’ అని స్పష్టంచేశారు.

మోదీని ఢీకొట్టే సత్తా కేసీఆర్‌కే..

ప్రధాని మోదీని ఎవరు కొట్టగలరు, ఎవరు వ్యతిరేకించి గట్టిగా నిలబడగలరు? అనే అంశంలో దేశ ప్రజలకు స్పష్టత ఉన్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. ‘కేసులను, వేట కుక్కలను ఎవరు ఎదుర్కోగలరు? ఏ నాయకుడు తలవంచకుండా నిలబడగలడు? అనే అంశంలో తెలంగాణ ప్రజలకే కాదు.. దేశ ప్రజలకు - మిగతా 2లో



## బీఆర్ఎస్‌వి న్యూట్రిషన్ పాలిటిక్స్.. ప్రతిపక్షాలవి పార్టిషన్ పాలిటిక్స్: హరీశ్‌రావు

**హైదరాబాద్, కొండాపూర్, జులై 7(వాయిస్ టుడే):** వైద్యారోగ్యశాఖకు ఆశా వర్కర్లే బలం, బలగం అని ఆ శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ఆశా కార్యకర్తలు విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. దేశంలో వందకు వంద శాతం దవాఖానల్లో ప్రసవాలు (ఇన్‌స్టిట్యూషనల్) జరుగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, వందశాతం చిన్నారులకు టీకా లు వేసిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణేనని.. ఈ లక్ష్యాల ధనలో ఆశాలదే కీలక పాత్ర అని ప్రశంసించారు. శుక్రవారం శిల్పకలావేదికలో ఏర్పాటు చేసిన ఆశా వర్కర్లకు నియామక పత్రాలు, చీరెల పంపిణీ, అవగాహన కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా 2లో



## గిడ్డంగుల సంస్థ చైర్‌పర్సన్‌గా సాయిచంద్ సతీమణి..

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 7(వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ (టీఎస్‌డబ్ల్యూసీ) చైర్‌పర్సన్‌గా వేద రజినిని ప్రభుత్వం నియమించింది. ఈ సంస్థ చైర్మన్‌గా ఉన్న గాయకుడు సాయిచంద్ ఇటీవలే గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన ఆ స్థానాన్ని సాయిచంద్ భార్య రజినికే ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు సాయిచంద్ భార్య రజినిని చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల దివంగతులైన బీఆర్ఎస్ నేతలు సాయిచంద్, కుసుమ జగదీశ్ కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని వర్కింగ్ ప్రెసిడెంట్, 2లో



## ఇడుపులపాయకు షర్మిల

### కుమార్తె, కుమారుడి పేర్లపై ఆస్తుల రిజిస్ట్రేషన్

### షర్మిల వెళ్లిన తర్వాత రానున్న జగన్

**వేంపల్లె, జులై 7(వాయిస్ టుడే):** తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు వైఎస్ షర్మిల ఇడుపులపాయకు చేరుకున్నారు. తల్లి విజయలక్ష్మి, కుమారుడు రాజారెడ్డి, కుమార్తె అంజలీ రెడ్డితో కలిసి హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కడప చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో వైఎస్ విజయలక్ష్మి నేరుగా ఇడుపులపాయకు వెళ్లా రు. కుమారుడు, కుమార్తెతో కలసి షర్మిల వేంపల్లెలోని 2లో

# రాహుల్‌కు శిక్ష సరైందే

- పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు తీర్పు చట్టబద్ధమే
- ఆ తీర్పులో జోక్యం చేసుకోవడానికి
- సహేతుకమైన కారణాలు ఏవీ లేవు
- శిక్ష నిలిపివేతను కోరుతూ రాహుల్
- కోర్టుకు చెప్పిన కారణాల్లో పస లేదు
- సావర్కర్ మనవడు వేసిన కేసు సహా
- ఆయనపై 10 కేసులు పెండింగ్‌లో!
- గుజరాత్ హైకోర్టు సింగిల్ జడ్జి వ్యాఖ్యలు
- దోషనిర్ధారణపై స్టే ఇవ్వడానికి నిరాకరణ
- సుప్రీం కోర్టు తలుపు తట్టనున్న రాహుల్



**న్యూఢిల్లీ, జులై 7(వాయిస్ టుడే):** పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు తనను దోషిగా నిర్ధారించడంపై స్టే కోరుతూ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి అక్కడా చుక్కెదురైంది. దోషనిర్ధారణపై(కన్విక్షన్) నిలిపివేత ఉత్తర్వులు ఇచ్చేందుకు గుజరాత్ హైకోర్టు నిరాకరించింది. “దొంగలందరికీ ‘మోదీ’ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో”.. అంటూ 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన డిఫమేషన్ కేసులో కింది కోర్టు ఇచ్చిన తీర్పు.. న్యాయబద్ధం, చట్టబద్ధం, సరైనదేనని తేల్చిచెప్పింది. అందులో జోక్యం చేసుకోవడానికి సహేతుకమైన కారణాలేవీ లేవని గుజరాత్ హైకోర్టు సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ శుక్రవారం స్పష్టం చేశారు.

ఈ కేసులో సూరత్ ట్రయల్ కోర్టు తనను దోషిగా నిర్ధారించడాన్ని సవాల్ చేస్తూ రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌పై.. 66 రోజుల తర్వాత జస్టిస్ హేమంత్ 123 పేజీల తీర్పును వెలువరించారు. దోష నిర్ధారణపై స్టే కోరుతూ రాహుల్ గాంధీ చెప్పిన కారణాలు పసలేనివని, అలా స్టే విధించాలన్న నిబంధన ఏమీ లేదని, అరుదైన సందర్భాల్లోనే స్టే ప్రకటించవచ్చని న్యాయమూర్తి స్పష్టం చేశారు. దీంతో రాహుల్ గాంధీ సుప్రీంకోర్టు తలుపు తట్టాలని నిర్ణయించారు. సుప్రీంకోర్టు కూడా రాహుల్ శిక్షపై స్టే విధించేందుకు నిరాకరిస్తే ఆయనను అరెస్టు చేసే అవకాశాలున్నాయని.. వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాహుల్‌కు ఉండదని న్యాయవర్గాలు తెలిపాయి. క్రింది కోర్టు గతంలో ఇచ్చిన తీర్పుతో రాహుల్ పై పార్లమెంట్ నుంచి అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే.

**అది ప్రాథమిక హక్కుకు భంగమే..**


ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై దాడి చేయడం ఆ వ్యక్తి ప్రాథమిక హక్కుకు భంగకరమని, భారత శిక్షా స్మృతిలోని సెక్షన్ 499 (పరువు నష్టం) ప్రకారం ఒక వ్యక్తి ప్రతిష్ఠను బహిరంగంగా దెబ్బతీయడం తీవ్రమైన నేరమని గుజరాత్ హైకోర్టు వ్యాఖ్యానించింది. సమాజంలో పెద్ద సంఖ్యలో ఉన్న వర్గాల పరువు తీసే విధంగా మాట్లాడడం.. వారిపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. రాహుల్ గాంధీ.. దేశంలో సుదీర్ఘకాలం రాజకీయాలు నిర్వహిస్తున్న ఒక రాజకీయ పార్టీకి చెందిన సీనియర్ నేత అని, ఆయన చేసిన ఏ - మిగతా 2లో

## కడియం ఎన్‌కౌంటర్ల సృష్టికర్త

- ఎందరో దళితుల్ని పొట్టన పెట్టుకున్నారు
- కడియం కూతురు కావ్య ఎస్సీ కాదు బీసీ
- ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్‌ఘన్‌పూర్, జులై 7(వాయిస్ టుడే):** ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దేవాదుల సృష్టికర్త కాదని, ఆయన ఎన్‌కౌంటర్ల సృష్టికర్త అని, అనేక మంది దళితులను పొట్టన పెట్టుకున్నారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య సంచలన ఆరోపణలు చేశారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. “నేను ఎమ్మెల్యే అయ్యే నాటికి నాలుగు కార్లు, 40 ఎకరాల ఆస్తి ఉండేది. ఎమ్మెల్యే అయ్యాక ఆస్తులు అమ్ముకున్నాను” అని చెప్పారు. ఎమ్మెల్యే కాకముందు కడియం శ్రీహరి ఆస్తులు, ఎమ్మెల్యే అయిన తరువాత ఆస్తులను చూస్తే ఎవరు అవినీతిపరులో తేటతెల్లమవుతుందన్నారు. కడియం శ్రీహరి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలు, మంత్రిపదవి పోవడంపై కూడా రాజయ్య మాట్లాడారు. “కొందరు ఎలాంటి ఆధారాల్లేకుండా నాపై అవినీతి ఆరోపణలు చేశారు. కానీ, సీఎం కేసీఆర్ ఆర్టీఐ ద్వారా - 2లో



## ఫలక్‌నుమాలో మంటలు

- 5 బోగీలు పూర్తిగా.. మరొకటి పాక్షికంగా దగ్ధం
- సికింద్రాబాద్‌కు 40 కి.మీ.దూరంలో ఘటన
- ప్రయాణికులు చైన్ లాగడంతో ఆగిన రైలు
- రైల్లో దాదాపు 800 మంది.. తప్పిన ప్రాణనష్టం
- ఉన్నతాధికారులకు సమాచారమిచ్చిన ఆర్మీ జవాన్
- అధికారుల సహాయకచర్యలు.. ప్రయాణికుల్ని
- తరలించిన యాదాద్రి జిల్లా యంత్రాంగం
- పలు రైళ్ల రద్దు.. కొన్నింటి దారి మళ్లింపు
- షార్ట్ సర్క్యూట్ వల్లే.. కాదు, సిగరెట్ తాగడం వల్లే..
- ప్రమాదకారణాలపై భిన్నవాదనలు

2లో

# బీఆర్ఎస్‌లోకి వివేక్?

### అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి

### పెద్దపల్లి ఎంపీ స్థానం చూపిస్తున్న అధిష్టానం

### ఎస్సీ నియోజకవర్గ ఎమ్మెల్యేల్లో కలవరం

**(కరీంనగం, (వాయిస్ టుడే))**



పెద్దపల్లి మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ బీఆర్ఎస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్న వార్త రానున్న రోజుల్లో రాజకీయాల్లో మార్పులకు సంకేతంగా కనిపిస్తున్నది. బీజేపీ రాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకున్న మార్పుల కారణంగా ఆయన ఆ పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారని సమాచారం. హుజూరాబాద్ శాసనసభ్యుడు ఈటల రాజేందర్‌ను బీజేపీ జాతీయ నాయకత్వం ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియమించడంతో వివేక్ తీవ్ర అసంతృప్తికి లోను కావడమే కాకుండా ఈటెలతో ఉన్న విబేధాల నేపథ్యం తనకు ముందు ముందు ఇబ్బందులు తప్పని పరిస్థితిని కల్పించవచ్చని భావిస్తున్నారని పేర్కొంటున్నారు. వివేక్‌కు కాంగ్రెస్ నుంచి కూడా పార్టీలో చేరేందుకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో తన కుటుంబానికి ఉన్న సాన్నిహిత్యంతో ఆ పార్టీవైపు మొదట మొగ్గు చూపారని సమాచారం. అయితే ఆయన తాజాగా బీఆర్ఎస్‌లో చేరేందుకే నిర్ణయించుకున్నారని, ఇప్పటికే ఆ పార్టీ అగ్రనేతలతో సమాలోచనలు చేశారని బీఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. వివేక్ అసెంబ్లీ బరిలో నిలవాలని ఆసక్తి చూపిస్తున్నా బీఆర్ఎస్ అధినేత మాత్రం పెద్దపల్లి ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని కోరారని విశ్వసనీయ వర్గాల భోగట్టా. వివేక్ తనకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలైన ధర్మపురి, చొప్పదండి, మానకొండూర్‌లో ఏదైతే బాగుంటుంది, ఏ పార్టీ నుంచి పోటీ చేస్తే గెలిచే అవకాశాలున్నాయి అని సర్వే చేయించుకున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై ఎస్సీ నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవరపాటుకు గురవుతున్నారని తెలుస్తున్నది. వివేక్‌కు ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆసక్తి ఉండగా అక్కడ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనకు తిరిగి అదే స్థానాన్ని కేటాయించాలని కేసీఆర్ భావిస్తున్న నేపథ్యంలో వివేక్‌ను ఎంపీ స్థానానికి పోటీ చేయాలని కోరుతున్నారని తెలిసింది. వివేక్ అందుకు అంగీకరించని పక్షంలో కొప్పుల ఈశ్వర్‌నే ఎంపీ స్థానానికి అభ్యర్థిగా ఖరారు చేసే అవకాశం లేకపోలేదని కూడా ప్రచారం జరుగుతున్నది. వివేక్ ధర్మపురి అసెంబ్లీ స్థానం దక్కకపోతే చొప్పదండి, మానకొండూర్‌లలో పోటీ చేస్తే ఏ నియోజకవర్గం తనకు సానుకూల ఫలితాలను ఇస్తుందనే విషయంలో సర్వే చేయించుకోవడమే కాకుండా ఆయా పార్టీల నేతలు, శ్రేణుల నుంచి కూడా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో మూడు ఎస్సీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా ఉన్న బీఆర్ఎస్ నేతలు వివేక్ గండం ఎవరికి పొంచి ఉందోనని ఆందోళనకు గురవుతున్నట్లు తెలుస్తున్నది. బీఆర్ఎస్ అధినాయకత్వం కూడా వివేక్ గట్టిగా పట్టుబడితే ఏ స్థానం నుంచి పోటీ చేయిస్తే బాగుంటుంది అని ఆలోచిస్తున్నదని, ఈ మూడు నియోజకవర్గాల్లో ఆయా ఎమ్మెల్యేలకు ప్రజల్లో ఉన్న సానుకూలత, వ్యతిరేకత అంశాలను ఆరా తీస్తున్నదని తెలిసింది. ప్రజలలో ఎక్కువ వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేను పోటీ నుంచి తప్పించే అవకాశం లేకపోలేదనే భావన కూడా వ్యక్తమవుతున్నది. వివేక్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలన్నింటిలోనూ పనిచేసిన నేపథ్యంలో అన్ని పార్టీల్లోనూ ఆయన విషయమై ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నది. ఆయనకు ఉన్న బలం, బలహీనతలు, - 2లో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
శనివారం 8 జూలై 2023

# గిడ్డంగుల సంస్థ చైర్‌పర్సన్‌గా సాయిచంద్ సతీమణి..

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ, పురపాలకశాఖల మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఇరువురి కుటుంబాలకు రూ.కోటిన్నర చొప్పున ఆర్థిక సాయం చేయనున్నట్టు తెలిపారు. వారి పిల్లలు, తల్లిదండ్రుల పేరిటరూ.25 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామని ప్రకటించారు. సాయిచంద్ సతీమణికి గిడ్డంగుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పదవి ఇచ్చామని చెప్పారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ మొదటి నుంచి ఉద్యమంలో తమతోపాటు కలిసి పనిచేశారని గుర్తుచేశారు. 2001 నుంచి పార్టీ అధినేత కేసీఆర్‌కు అనుంగు సహచరుడిగా, యువజన విభాగం నాయకుడిగా పనిచేశారని చెప్పారు. చిన్న వయసులో కుసుమ జగదీశ్ మరణించడం బాధాకరమని, ప్రముఖ కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, తమ్ముడు సాయిచంద్ చాలా చిన్న యవసులో అకాలమరణం చెందారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇద్దరి అకాల మరణం పట్ల పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ తీవ్రంగా కలత చెందారని తెలిపారు. పార్టీకి దశాబ్దాలపాటు వారు చేసిన సేవలను గౌరవించి జగదీశ్‌ను జెడ్పీ చైర్మన్‌గా, సాయిచంద్‌ను గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించారని చెప్పారు.

**కుటుంబసభ్యులుగా ఆదుకుంటాం:** ఇప్పుడిప్పుడే సమాజంలో గుర్తింపు తెచ్చుకొని ఉజ్వల రాజకీయ భవిష్యత్తును నిర్మించుకొంటున్న తరుణంలో వారు మరణించడం సీఎం కేసీఆర్‌ను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. వారిద్దరి కుటుంబాల స్థితిగతులను పరిశీలించిన తర్వాత పార్టీ అండగా ఉండాలని నిర్ణయించామని వెల్లడించారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ మంత్రు లు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇలా దాదాపు 150 మంది ఉన్నామని, అందరం ఒక నెల జీతాన్ని వారి కుటుంబాలకు అందివ్వాలని నిర్ణయించామని వివరించారు. రూ.3 కోట్ల వరకు వస్తాయని, ఇందులో కుసుమ జగదీశ్, సాయిచంద్ కుటుంబాలకు రూ.1.5 కోట్ల చొప్పున వెంటనే ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. జగదీశ్, సాయిచంద్ పిల్లల విద్య కోసం, భవిష్యత్తు అవసరాల కోసం వారి పేర్ల మీద రూ.25 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామని, సాయిచంద్ తండ్రి, చెల్లెలికి రూ.25 లక్షల చొప్పున డిపాజిట్ చేస్తామని, జగదీశ్ తల్లిదండ్రులకు రూ.25 లక్షల చొప్పున అందిస్తామని వివరించారు. ఆర్థిక సాయం మొత్తాన్ని పార్టీ నుంచే ఇవ్వొచ్చని, కానీ.. బీఆర్ఎస్‌లో అందరం ఒక కుటుంబమని, తోటి సభ్యులను ఆదుకుంటున్నామనే సందేశం ఇవ్వడానికే ఇలా చేశామని చెప్పా రు. ఈ బాధాతప్త సందర్భంలో ఆ కుటుంబాలకు సీఎం కేసీఆర్ అండగా ఉంటారని, పార్టీ బాసటగా ఉంటుందని తెలిపారు. పార్టీకి వారు చేసిన సేవలను మరచిపోమని, లక్షల మంది కార్యకర్తలు సైతం అన్ని వేళలా అండగా ఉంటారని స్పష్టంచేశారు. లక్షల మంది పార్టీ కార్యకర్తల పోరాటాలు, శ్రమ, పట్టుదల వల్లే వందల మంది నాయకులు తయారయ్యారని గుర్తు చేశారు. సమావేశంలో మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథో డ్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, శంకర్‌నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు సతీశ్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌వి న్యూట్రిషన్ పాలిటిక్స్.. ప్రతిపక్షాలవి పార్టిషన్ పాలిటిక్స్: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

విచ్చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కొత్తగా నియమితులైన 1,560 మంది ఆశ కార్యకర్తలకు మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'జీతం పెంచాలని కోరితే ఆశా వర్కర్లను గుర్రాలతో తొక్కించి, మహిళలు అనే కనికరం లేకుండా అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లలో పెట్టి వేధించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. కానీ నేడు సీఎం కేసీఆర్ అడగకుండానే ఆశా వర్కర్లకు మూడుసార్లు వేతనాలను పెంచారు. రూ.2 వేల నుంచి రూ.6 వేలకు ఒకసారి.. రూ.6 వేల నుంచి రూ.9,750 రెండోసారి పెంచారు. ఇప్పుడు సెల్‌ఫోన్ బిల్లు కలిపి రూ.9,900 చేశారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలోని బీదర్, గుల్బర్గా ప్రాంతాల్లో ఆశా వర్కర్ల జీతం ఇప్పటికీ రూ.4 వేలే. రాజస్థాన్‌లో రూ.3 వేలు మాత్రమే ఇస్తున్నారు. బీజేపీ అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ జీతం రూ.3వేలే. ఇక్కడేమో ప్రతిపక్షంలో ఉండి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు న్యూట్రిషన్ పాలిటిక్స్ చేస్తుంటే, విపక్షాలు కులమత చిచ్చు పెట్టి పార్టిషన్ పాలిటిక్స్ చేస్తున్నారు' అని ధ్వజమెత్తారు.

### సమున్నతంగా సర్కారు దవాఖాన

'చిన్నారులకు 100 శాతం టీకాలు వేసిన రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. వందకు వంద శాతం ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు జరుగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఏ రంగంలో చూసినా తెలంగాణ అగ్ర స్థానంలో ఉన్నది. రాష్ట్రం ఏర్పడేనాటికి వైద్యారోగ్య సేవల్లో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ. వైద్య సిబ్బంది ప్రత్యేక కృషితో నేడు 3వ స్థానానికి చేరింది. వైద్యారోగ్య శాఖలోకి కొత్తగా ఆశా వర్కర్లు చేరుతుండటంతో బలం, బలగం పెరుగుతున్నది. ఇక ప్రథమ స్థానం లక్ష్యంగా ముందుకు సాగాలి. గతంలో ప్రసవాలు 30 శాతం ప్రభుత్వ దవాఖానల్లో, 70 శాతం ప్రైవేట్ దవాఖానల్లో జరిగేవి. ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. సీఎం కేసీఆర్ కృషి వల్ల 70 శాతం ప్రభుత్వ దవాఖానల్లో, 30 శాతం ప్రైవేట్ దవాఖానల్లో జరుగుతున్నాయన్నారు.

### డబుల్ ఇంజిన్ రాష్ట్రాల్లో సింగిల్ కూడా లేని జీతాలు

డబుల్ ఇంజిన్ ప్రభుత్వమని గొప్పలు చెప్పుకొంటున్న ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఆశాలకు ఇస్తున్న జీతం రూ.4,500 మాత్రమేనని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో రూ.5,000 ఇస్తున్నారని చెప్పారు. తెలంగాణలో ఈ నెల నుంచి 9,900 వేతనం అందించనున్నట్టు వెల్లడించారు. అంటే కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల కంటే డబుల్ వేతనం ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అధికారంలో ఉన్నప్పుడూ ఆశాలకు వేతనాలు ఇవ్వలేదు. ఇప్పుడు వారు పరిపాలిస్తున్న రాష్ట్రాలోనైనా ఇస్తున్నారా? అంటే అదీ లేదు. సెకండ్ ఏఎన్ఎంలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో సెకండ్ ఏఎన్ఎంలకు రూ.13,150, రాజస్థాన్‌లో రూ.10 వేలు, బీజేపీ పాలిత గుజరాత్‌లో రూ.12,500, మహారాష్ట్రలో రూ.15వేల జీతం ఇస్తున్నారు. తెలంగాణలో 27,300 ఇస్తున్నాం' అని వివరించారు. భవిష్యత్తులో ఏఎన్ఎంలుగా సెకండ్ ఏఎన్ఎంలకే అవకాశం కల్పిస్తామని మంత్రి హరీశ్‌రావు హామీ ఇచ్చారు. పీఆర్సీ, ఎరియర్స్ కూడా చెల్లిస్తామని తెలిపారు.

# తెలంగాణ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జిగా ప్రకాశ్ జావడేకర్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న సునీల్ బన్సల్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక రాజస్థాన్ ఎన్నికల ఇన్‌చార్జిగా ప్రహ్లాద్ జోషి, సహ ఇన్‌చార్జులుగా నితిన్ పటేల్, కుల్‌దీప్ బిష్ణోయ్, ఛత్తీస్‌గఢ్ ఇన్‌చార్జిగా ఓం ప్రకాశ్ మాథుర్, సహ ఇన్‌చార్జిగా మన్సుఖ్ మాండవీయ, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జిగా భూపేంద్రయాదవ్, సహ ఇన్‌చార్జిగా అశ్వినీ వైష్ణవ్‌ను నియమించినట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జిగా జావడేకర్ నియామకం.. రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో బీజేపీ మైత్రి దిశగా వేసిన అడుగేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. జావడేకర్‌కు బీఆర్ఎస్ నాయకత్వంతో సన్నిహిత సంబంధాలున్నాయని బీజేపీ నేతలే అంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఓవైపు తాము ఆరోపణలు గుప్పిస్తుంటే.. ఆ ప్రాజెక్టుకు అటవీ, పర్యావరణ అనుమతులు జావడేకర్ ఆ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే వచ్చాయని బీజేపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు.

# మోదీ టూర్‌ను బహిష్కరిస్తున్నాం : మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కూడా స్పష్టత ఉన్నది. మోదీని ఢీకొట్టే సత్తా కేసీఆర్‌కే ఉన్నదని గ్రహించే అనేక రాష్ట్రాల నుంచి కీలక నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు వస్తున్న స్పందనే ఇందుకు నిదర్శనం' అని పేర్కొన్నారు. నాలుగేండ్ల కింద మోదీని పచ్చిబూతులు తిట్టిన చంద్రబాబు.. పాత ఎన్డీయే పక్షాల సమావేశానికి ఏ ముఖం పెట్టుకొని వెళ్లారని ప్రశ్నించారు. రాజకీయ అవసరాలు, మానసిక ఆందోళన, స్వప్రయోజనాలే పరమావధిగా జట్టుకడితే ఎవరూ నమ్మరని అన్నారు.

### విదేశీ చేతుల్లో కాంగ్రెస్

ధరణి పోర్టల్ విదేశీయుల చేతుల్లో ఉన్నదని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీయే విదేశీయుల చేతుల్లో ఉన్నదని ఎద్దేవా చేశారు. రేవంత్ మాటలను తాము అంత సీరియస్‌గా తీసుకోబోమని చెప్పారు. పాత సచివాలయం నేలమాళిగల్లో రూ.10 వేల కోట్లు ఉన్నాయని ఒకసారి, కోకాపేటలో రూ.10 వేల కోట్ల కుంభకోణమని మరోసారి..ఇలా రేవంత్ నోటినుంచి రూ.వేల కోట్లు తప్ప వేరే ఏవీ రావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ ఏనాడైనా బీజేపీని విమర్శించారా? అని ప్రశ్నించారు. పార్లమెంట్ సభ్యుడిగా ఒక్కరోజైనా మోదీని ప్రశ్నించారా? అని నిలదీశారు. 'తెలంగాణకు ఏమీ చేయని మోదీని రేవంత్ ఎందుకు ప్రశ్నించరు? పొద్దున లేస్తే సీఎం కేసీఆర్‌పై.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై నోరు పారేసుకోవడం తప్ప మోదీని, బీజేపీని పల్లెత్తు మాట అనకపోవటానికి కారణం ఏమిటి?' అని సూటిగా ప్రశ్నించారు. 'గాంధీభవన్‌లో గాడ్సే దూరాడు. రేవంత్ నూటికి నూరుపాళ్లు ఆర్ఎస్ఎస్, బీజేపీ మనిషి. మోదీని పల్లెత్తు మాట అనకుండా కంటికి రెప్పలా కాపాడుతున్న తీరు కాంగ్రెస్, బీజేపీ మధ్య స్నేహాన్ని సూచిస్తున్నది. మూడేండ్లలో మోదీపై.. కేంద్రప్రభుత్వంపై తాము చేసిన దాడిలో కాంగ్రెస్ పార్టీ పదోవంతైనా చేసిందా? రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కలిసి పనిచేశాయి. కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కలిసే పనిచేశాయి. మునుగోడు, హుజూరాబాద్, దుబ్బాక, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్.. ఇలా అన్నీ చోట్లా కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేశాయి' అని విమర్శించారు. ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో చేసే చిల్లర ప్రచారాలను ప్రజలు నమ్మరని



స్పష్టం చేశారు.

### రాహుల్ లీడర్ అని ఎవరన్నారు?

రాహుల్ గాంధీని దేశంలో ఎవరైనా లీడర్‌గా గుర్తిస్తున్నారా? అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రం లో రూ.4 వేల పెన్షన్ ఇస్తామని ఖమ్మంలో రాహుల్‌గాంధీ ఏ హోదాలో ప్రకటించారని నిలదీశారు. ఆ యనేమైనా పార్టీ అధ్యక్షుడా? ఎంపీనా, పీసీసీ అధ్యక్షుడా? కాంగ్రెస్‌లో ఆయన స్థానం ఏమిటి అని ప్ర శ్నించారు. గతంలో రాహుల్‌గాంధీ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అని ప్రకటిస్తే ఎవరూ నమ్మలేదని, అదే తాము రూ.లక్ష రుణమాఫీ అంటే ప్రజలు విశ్వసించారని గుర్తుచేశారు. 'రాహుల్‌గాంధే కాదు ఆయ న ముత్తాత సంగతి కూడా తెలంగాణ ప్రజలకు తెలు సు. కాంగ్రెస్, బీజేపీ పుట్టుపూర్వోత్తరాలు తెలంగాణ ప్రజలకు తెలుసు. తెలంగాణను కాంగ్రెస్, బీజేపీ ఎన్నిసార్లు దగా చేశాయో కూడా తెలుసు. ఎవరెన్ని చెప్పినా తమకు మంచి చేసేవాళ్లవైపే ప్రజలు ఉంటా రు. ఆ మంచి చేసేది సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీయేనని ప్రజలు స్పష్టంగా నమ్ముతున్నారు. కొత్త రూపంలో వచ్చిన రాబందులను ప్రజలు పట్టించుకోరు' అని స్పష్టంచేశారు.

ఎవరెన్నికుట్రలు పన్ని నా.. ఎన్ని రకాల దుష్ప్రచారాలు చేసినా వందకు వంద శాతం పేదవారి గుండెల్లో కేసీఆర్ ఉన్నారని, వెయ్యికి వెయ్యి శాతం మళ్లీ కేసీఆరే సీఎం అవుతారని స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాను త్వరలో ప్రకటిస్తారన్న ఊహాగానాలపై 'తినబోతూ రుచులెందుకు' అని కేటీఆర్ స్పందించారు. యూనిఫాం సివిల్ కోడ్ బిల్లుపై సీఎం కేసీఆర్ త్వరలో ప్రకటన చేస్తారని తెలిపారు. ఈ విషయంలో మేధావులు, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ సహా అన్ని స్థాయిల్లో సమాలోచనలు చేస్తున్నారని చెప్పా రు. ఈ కార్యక్రమంలో మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శంకర్‌నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు వాసుదేవరెడ్డి, సతీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, పార్టీ నేతలు నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**'ధరణి'పై ఆధారాలుంటే ఫిర్యాదు చేయండి:** తొమ్మిదేండ్లుగా తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారని, ధరణి పోర్టల్ లేదా మరేదైనా అంశంలో అవినీతి జరిగిందని అనిపిస్తే ఆధారాలతో సహా ఫిర్యాదు చేసుకోవచ్చని మంత్రి కేటీఆర్ సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ వేటకుక్కల్లా వ్యవహరిస్తున్న సీబీఐ, ఈడీ, ఐటీ.. ఇలా ఏ సంస్థకైనా ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు. ధరణి వల్ల ఇప్పటి దాకా ఏం జరిగిందో, ఎన్ని రిజిస్ట్రేషన్లు అయ్యాయో, ఎంతమందికి లబ్ధి జరిగిందో అన్నీ ప్రజలకు వివరిస్తామని చెప్పారు. ప్రజల దగ్గరికేపోయి పంచాయితీ పెడతామని పేర్కొన్నారు. 'ధరణి ద్వారా ఒకేరోజు రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అయితే రేవంత్‌కు వచ్చిన నొప్పి ఏంటి? రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్‌ను.. రూట్ టు ఇన్‌కంగా మార్చుకొని భూ లావాదేవీలు చేసే దరిద్రులకు మాత్రమే ధరణితో ఇబ్బంది' అని దుయ్యబట్టారు. బ్లాక్‌మెయిలర్లు, దందాలు చేసేవాళ్లు, దొంగ భూ దందాలు చేసేవాళ్లకు.. లంగపనులు చేసేవాళ్లకు ధరణితో ఇబ్బందులు ఉంటాయని, మిగతావాళ్లకు ఏమీ ఉండవని అన్నారు.

# వైద్యరంగంలో తెలంగాణకు సరితూగేదెవరు?

## మౌలిక సదుపాయాల కల్పనలో కేసీఆర్ బీజీ : కేటీఆర్

**హైదరాబాద్:** వైద్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో తెలంగాణకు సమీపంలో కానీ, దగ్గరగా కానీ ఏదైనా రాష్ట్రం ఉన్నదా? అని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కే తారకరామారావు ప్రశ్నించారు. తమ రాజకీయ ప్రత్యర్థులు ఎన్నికల ప్రణాళికలో బీజీగా ఉంటే, సీఎం కేసీఆర్ మాత్రం రాబోయే తరానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం వైద్యం, వైద్య విద్యలో విప్లవాత్మక మార్పునకు నాంది పలుకుతున్నదని శుక్రవారం ట్వీట్ చేశారు. ఇకపై తెలంగాణలోని ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, 500 పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఏర్పాటు అవుతుందని వెల్లడించారు. స్వతంత్ర భారతదేశంలో ఇది ఒక అసమానమైన ఘనతగా పేర్కొన్నారు.

# 'విజయ సంకల్ప'సభకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన భద్రకాళి గుడికి చేరుకుంటారు. అమ్మవారిని దర్శించుకుంటారు. ప్రత్యేక పూజలు చేస్తారు. ఇక్కడ సుమారు 15 నిమిషాల పాటు గడుపుతారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 11 గంటలకు సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌కు చేరుకుంటారు. రూ.521 కోట్లతో ఏర్పాటు చేయనున్న రైల్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ), రూ.3,441 కోట్లతో ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి, రూ.2147కోట్లతో నిర్మించనున్న జగిత్యాల-కరీంనగర్-వరంగల్ ఇంటర్ కారిడార్‌లకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత కొద్దిసేపు బీజేపీ ముఖ్యనేతలతో భేటీ అవుతారు. ప్రధాని నగరంలో మొత్తంగా రెండున్నర గంటల పాటు గడుపుతారు. ఆ తర్వాత మామునూరు ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్ వెళ్తారు.

**ఏర్పాట్ల పర్యవేక్షణ:** ప్రధాని రాక ఖరారైనప్పటి నుంచి బీజేపీ నేతలు ముందస్తు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజే పీ ఎంపీ బండి సంజయ్‌తో పాటు బీజేపీ రాష్ట్ర, జిల్లా నేతలు ఏర్పాట్లలో మునిగిపోయారు. కిషన్‌రెడ్డి ఇప్పటికే రెండు సార్లు నగరానికి వచ్చారు. కాజీపేటలో రైల్ మా న్యుఫ్యాక్టర్ యూనిట్‌ను ఏర్పాటు చేసే స్థలాన్ని సందర్శించారు. శంకుస్థాపనలు, బహిరంగ సభ నిర్వహణకు ఆర్ట్స్ కాలేజీ మైదానాన్ని ఎంపిక చేశారు. శనివారం ఉదయం నుంచి ఆయన ఇక్కడే ఉన్నారు. స్వయంగా దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు. బండి సంజయ్‌తో పాటు ఇతర నాయకులు కూడా గ్రౌండ్‌లో మకాం వేశారు. ప్రధాని రాకను పురస్కరించుకొని నగరాన్ని అందంగా తీర్చిదిద్దారు. ప్రధాని ప్రయాణించే మార్గాన్ని అద్దంలా తయారు చేశారు.

# ఫలక్‌నుమాలో మంటలు

**యాదాద్రి, హైదరాబాద్/సిటీ, జులై 7(వాయిస్ టుడే):** ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెసకు ఘోర ప్రమాదం తప్పింది. హౌరా నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న ఆ రైలు.. మరో అరగంటలో గమ్యం చేరుతుందనగా అగ్నికీలల్లో చిక్కుకుంది. మంటలు వేగంగా అంటుకుని నిమిషాల వ్యవధిలో ఐదు బోగీలు దగ్ధమయ్యాయి. సికింద్రాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో యాదాద్రిభువనగిరి జిల్లాలో రైలు నిర్దేశిత వేగంతో వెళ్తుండగా.. ఒక బోగీలో మంటలు చెలరేగి, మిగిలిన బోగీలకు వ్యాపించాయి. అప్రమత్తమైన ఒక ప్రయాణికుడు చైన్ లాగడంతో రైలు ఆగింది. వెనువెంటనే ప్రయాణికులంతా బోగీల్లో నుంచి బయటకు దూకేశారు. దీంతో ప్రాణనష్టం సంభవించలేదు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలోని హౌరా జంక్షన్ నుంచి గురువారం ఉదయం 8.35 గంటలకు బయలుదేరిన ఫలక్‌నుమా(12703) ఎక్స్‌ప్రెస్ 1,544 కిలోమీటర్ల దూరం ప్రయాణించి శుక్రవారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సికింద్రాబాద్‌కు చేరుకోవాల్సి ఉంది. శు క్రవారం ఉదయం 11.09 నిమిషాల సమయంలో.. యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి సమీపంలోని బొమ్మాయిపల్లి రైల్వేస్టేషన్ దాటిన తర్వాత కిలోమీటరు దూరంలో ఉన్న పగిడిపల్లి సమీపానికి చేరుకుంది. అదే సమయంలో రైల్లోని ఎస్-4 (స్లీపర్ కోచ్)లో పొగలు వస్తుండటంతో గమనించిన ప్రయాణికులు అప్రమత్తమై చైన్ లాగారు. లోకోపైలెట్ వెంటనే రైలును నిలిపివేశారు. ఇటీవలికాలంలో వరుస రైలుప్రమాదాల వార్తల నేపథ్యంలో.. ప్రయాణికులు భయాందోళనలతో హాహాకారాలు చేస్తే ప్రాణాలను చేతిలో పెట్టుకుని.. లగేజీని వదిలేసి రైలు నుంచి బయటకు దూకారు. తలో దిక్కుకూ ఉరుకులు, పరుగులు పెట్టారు. వృద్ధులు, దివ్యాంగులు రైలు నుంచి దిగేందుకు అష్టకష్టాలుపడ్డారు.

**నిమిషాల్లో ఇతర బోగీలకు..**

ఎస్-4 బోగీలో మొదలైన మంటలు.. ఎస్-2, ఎస్-3, ఎస్-5, ఎస్-6లకు చేరాయి. ఆ ఐదు బోగీలూ పూర్తిగా దగ్ధమైపోయాయి. అప్రమత్తమైన రైల్వే సిబ్బంది ఎస్-7 బోగీవద్ద లింకును విడదీసి ప్రమాదం జరిగిన చోటు నుంచి రైలును ముందుకు పంపించారు. ప్రమాదం గురించి తెలుసుకుని మధ్యాహ్నం 12 గంటలకు అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. పాక్షికంగా అంటుకున్న ఎస్ 7 బోగీలో మంటలను ఆర్పివేశారు. మంటలు భారీగా చెలరేగడంతో రైల్వే విద్యుత్ వైర్లు దెబ్బతిని విద్యుత్ సరఫరా నిలిచింది. దీంతో రైల్వే శాఖ అధికారులు వెంటనే డీజిల్ ఇంజిన్ సహకారంతో మరో 11 బోగీల్లోని ప్రయాణికులను మధ్యాహ్నం 1.42 గంటలకు పగిడిపల్లి-బొమ్మాయిపల్లి నుంచి సికింద్రాబాద్‌కు తరలించారు. దగ్ధమైన ఐదు బోగీలతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న వాటిని సాయంత్రం 4 గంటల సమయంలో తరలించారు.

# బీఆర్ఎస్‌లోకి వివేక్?

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఆయా ఆయా పార్టీలలో ఉన్న సంబంధాలు, ఆయన వ్యవహరించిన తీరును బేరీజు వేస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తు తం ఆయన బీఆర్ఎస్‌లో కానీ, కాంగ్రెస్‌లో కానీ చేరితే ఎదుర య్యే సానుకూల, వ్యతిరేక పరిస్థితులపై చర్చించుకుం టున్నట్లు చెబుతున్నారు. ఆయన ఇంకా ఏ పార్టీలో చేరేది స్పష్టం చేయకపోయినా బీఆర్ఎస్‌వైపే మొగ్గు చూపుతున్నా రన్న వార్త బీఆర్ఎస్ ఎస్సీ ఎమ్మెల్యేలలో కలవరం కలిగిస్తున్నది.

# ఆర్టీసీ 'టీ9 టికెట్' సమయాల్లో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

ఈ టికెట్ చెల్లుబాటు అయ్యేది. ప్రయాణికుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ టికెట్‌ను సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు పెంచుతూ సంస్థ నిర్ణయం తీసుకుంది. అలాగే టీ9 టికెట్‌తో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లోనూ ప్రయాణించే వెసులుబాటును కల్పించింది. రూ.100 చెల్లించి ఈ టికెట్‌ను కొనుగోలు చేసిన ప్రయాణికులు.. తిరుగుప్రయాణంలో రూ.20 కాంబి టికెట్‌తో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ప్రయాణించవచ్చు. ఈ మార్పులు 9వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని సంస్థ ప్రకటించింది.

# కడియం ఎన్‌కౌంటర్ల సృష్టికర్త

(మొదటి పేజీ తరువాయి)

వివరాలను సేకరించి చూస్తే నేను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తేలింది. దీంతో ఆయన నన్ను పిలిచి మాట్లాడారు" అని వివరించారు. "కొందరు నీ గురించి లేనిపోనివన్నీ చెప్పి నా మనసు పాడు చేశారు. నీ స్థాయి తగ్గకుండా మళ్లీ అవకాశం కల్పిస్తా" అని కేసీఆర్ తనతో అన్నట్లు రాజయ్య చెప్పారు. కూతురు కావ్యను వారసురాలిగా పరిచయం చేయాలని కడియం చూస్తున్నారని, కావ్య ఎస్సీ కాదని రాజయ్య ఆరోపించారు. ఆమె బీసీ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున అయన్ను బీఆర్ఎస్ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఆడియోలు, వీడియోల పేరుతో తనను బ్లాక్‌మెయిల్ చేయాలని చూస్తున్నారని, వాటన్నింటినీ కోర్టు ద్వారా ఎదుర్కొంటానని రాజయ్య స్పష్టం చేశారు.ు

# ఇడుపులపాయకు షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లారు. ఇడుపులపాయ పొలంలో తన పేరుతో ఉన్న 9.53ఎకరాల భూమిని కుమారుడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. అలాగే... వైఎస్ ఎస్టేట్‌లో పనిచేస్తున్న వెంగమునిరెడ్డి పేరుతో ఉన్న 2.12 ఎకరాల భూమిని కుమార్తె అంజలి రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. 5:30గంటల ప్రాంతంలో వేంపల్లె నుంచి నేరుగా ఇడుపులపాయకు వెళ్లారు. రాత్రి అక్కడే బస చేశారు. శనివారం ఉదయం 7గంటల ప్రాంతంలో తల్లితో కలిసి షర్మిల వైఎస్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అనంతరం తిరిగి హైదరాబాద్ వెళ్లనున్నారు. ఆమె వెళ్లిన తర్వాత ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం మధ్యాహ్నం ఇడుపులపాయకు రానున్నారు. కాగా, వైఎస్ఆర్టీపీ అధినేత్రి షర్మిల శనివారం పాలేరు వెళ్లనున్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా అక్కడ నిర్మాణంలో ఉన్న పార్టీ కార్యాలయం ముందు వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

# రాహుల్‌కు శిక్ష సరైందే

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యలైనా విస్తృతంగా ప్రచారంలోకి వస్తాయని, ఫిర్యాదుదారు గౌరవాన్నే కాక మోదీ ఇంటిపేరు ఉన్నవారి పరువు కూడా ప్రశ్నార్థకం చేస్తాయని జస్టిస్ హేమంత్ అభిప్రాయపడ్డారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలకుగాను ఆయనపై దేశవ్యాప్తంగా పలుచోట్ల 10 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్న జస్టిస్ హేమంత్.. వీర్ సావర్కర్ మనుమడు కూడా ఆయనపై కేసు వేసిన విషయాన్ని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ దాఖలు చేసుకున్న క్రిమినల్ అప్పీలును చట్టప్రకారం సాధ్యమైనంత త్వరలో తేల్చాలని జిల్లా జడ్జిని ఆదేశించారు. కాగా, రాహుల్ అప్పీలుపై గుజరాత్ హైకోర్టు తీర్పు ఊహించిన విధంగానే ఉన్నదని.. గతంలో పరువు నష్టం కేసుల్లో న్యాయస్థానాలు అనుసరించిన వైఖరికి భిన్నంగా హైకోర్టు వ్యవహరించిందని కాంగ్రెస్ నేత, సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. గుర్తు తెలియని ఒక బృందం పరువు నష్టం గురించి తేల్చడం సరైనదేనా అన్న అంశం కోర్టు పట్టించుకోలేదని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, రాహుల్‌కు మద్దతుగా ఈ నెల 12న అన్ని రాష్ట్రాల రాజధానుల్లో మహాత్మా గాంధీ విగ్రహాల ముందు పార్టీ నేతలు ఆ రోజంతా మౌన సత్యాగ్రహం

# సీకేఎం కళాశాల ప్రభుత్వ పరం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పాదాభివందనం

## - ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్(వాయిస్ టుడే): ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... సికేఎం కళాశాల ప్రభుత్వ పరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కేసీఆర్ కి పాదాభివందనం. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,సత్యవతి రాథోడ్ , ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి,సికేయం కళాశాల పూర్వ విద్యార్థి ఎమ్మెల్సీ మధుసూదనాచారి,డిప్యూటీ స్పీకర్ శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్,ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అందరూ నన్ను ముందు ఉంచి నాకు పూర్తి సహాయ సహకారాలు అందించి కళాశాల ప్రభుత్వ పరం అయింది అంటే నిజంగా కూడా ముఖ్యమంత్రి దయ మీరందరు సహకారంతోటి ఈరోజు కళాశాలను ప్రభుత్వ పరం చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ఈ కళాశాల ఆనాడు చందా కాంతయ్య, కుమారుడు విజయ్ కుమార్,ఈరుసాని పోతం రెడ్డి బీజం వేస్తే వారి కుమారుడైనటువంటి రామ్ రెడ్డి ఆనాడు ఉన్నటువంటి టీఎస్ మూర్తి అదేవిధంగా భూపతి కృష్ణమూర్తి వీళ్ళందరూ ప్రముఖులు ఆ కళాశాలను కాపాడడం జరిగింది, ఆనాటి ప్రిన్సిపాల్ అయినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ ,వరవరరావు ప్రిన్సిపాల్స్ గా ఎంతోమంది ప్రముఖులు మహనీయులు విద్యను అభ్యసించి ప్రజలందరి కూడా ఎన్నో రకాలైనటువంటి వసతులను ఏర్పాటు చేసి సోషల్ రెస్పెక్ట్ ఒక సోషల్ రెస్పాన్సిబిలిటీ తోటి ఆ రోజు సేవ చేసినటువంటి మహనీయులు ఉన్నటువంటి ఆ కళాశాలను ఈరోజు నేను శాసనసభ్యునిగా ఉండి ప్రభుత్వం పరానికి కృషి చేయదానికి అవకాశం దక్కడం సంతోషంగా ఉంది ఆ అవకాశం కల్పించిన కేసీఆర్ కి కృతజ్ఞతలు పాదాభివందనాలు తెలియజేసుకుంటున్న అతి త్వరలో పూర్వ విద్యార్థులను,పూర్వ ప్రొఫెసర్,దీనికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరిని ఒకే వేదిక మీద తీసుకొచ్చి సికేం కళాశాల తరఫున కృతజ్ఞత సభ ఏర్పాటు చేయబోతున్నామని కూడా మీ అందరికీ చెప్పడం జరుగుతుంది ఇది మాత్రమే కాదు పక్కనే ఉన్నటువంటి నెహ్రూ మెమోరియల్ పాఠశాలను ప్రణాళికా సంఘం బోర్డ్ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ మిత్రుల సహకారంతో ప్రభుత్వ పరం చేయబోతున్నాము సీకేఎం కళాశాల నెహ్రూ మెమోరియల్ పాఠశాల రెండు సంయుక్తంగా ఒకే వేదిక మీద చేసి కేజీ టు పీజీ వరంగల్ మండల్ లో చేయబోతున్నామని ఇది ముఖ్యమంత్రి ఆలోచన గతంలో కూడా శంభునిపేటలో కూడా కేజీ టు పీజీ అన్నది నాలుగు ఎకరాలలో ఏర్పాటు చేయబోతున్నాం అనేది కార్యచరణ స్టార్ట్ అయింది

నేడు వరంగల్లో 24 అంతస్తులతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నాము వరంగల్ ను ఒక హెల్త్ సిటీగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. నియోజకవర్గంలో జిల్లా హెడ్ క్వార్టర్ చేసుకోవడం కలెక్టర్ ఆఫీస్ శంకుస్థాపన చేసుకోవడం ఇవన్నీ కూడా ఒక గొప్ప పరిణామంగా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకు పోతున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేసిన కృషిని కొనియాడుతూ స్వీట్లు తినిపించి ఎమ్మెల్యేని సన్మానించారు.



## సీఎం కెసీఆర్ నాయకత్వంలో మార్గదర్శకంలో గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధికి గొర్రెల పంపిణి పథకం

### రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ ,జులై 7(వాయిస్ టుడే) కులవృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది అని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.......గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన కోరారు.పశు సంపద అభివృద్ధి తోపాటు గొర్రెల పెంపకదారుల జీవితాలలో ప్రభుత్వం వెలుగులు నింపుతుంది అని ఆయన అన్నారు.స్వయం ఉపాధి కల్పన ప్రభుత్వం లక్ష్యం అని ఆయన అన్నారు.సీఎం కెసీఆర్ నాయకత్వంలో మార్గదర్శకంలో గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధికి గొర్రెల పంపిణి పథకం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్ కుమార్, ఎంపీపీలు చింతా కవిత రాధారెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు,సొసైటీ చైర్మన్ ఆవుల రామారావు, వెటర్నరీ జిల్లా ఆఫీసర్ శ్రీనివాస రావు, డాక్టర్లు నాగేంద్రబాబు, అఖిల, రవికుమార్, సురేంద్ర, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యాదవ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన్ రంగా విగ్రహంకి భూమి పూజ

మునగాల జులై 7(వాయిస్ టుడే ) మునగాల మండల కేంద్రంలో శుక్రవారం రోజు వంగవీటి మోహన్ రంగా విగ్రహం కి భూమి పూజ కార్యక్రమం వంగవీటి మోహన్ రంగా యూత్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మున్నూరు కాపు సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి శెట్టి గిరి, కాసర్ల వెంకన్న, నాయిని అంజిబాబు, వ్యాపారవేత్త పరమాత్ముల మధు , శాఖమూడి చిన్న, కుందూరు అప్పారావు, తన్నీరు మాధవరావు, తన్నీరు ఉపేందర్, తన్నీరు నారాయణ, తాటికొండ సురేష్, కుందూరు కాళేశ్వరరావు, పసుపులేటి గోపి, అఖిల్, సాయి,గోపి,విజయ్,రాజేష్, వంగవీటి మోహన్ రంగా యూత్ సభ్యులు, మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఆఫీసుల్లోనే కాలం వెళ్ళబుచ్చుతున్న వ్యవసాయ శాఖ అధికారులు



కోదాడ, జూలై7( వాయిస్ టుడే ) రైతాంగాన్ని నిలువునా నష్ట పరుస్తున్న నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విలేఖరులతో మాట్లాడుతూ వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమైన సమయంలో చురుకుగా వ్యవహారించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయాలకే పరిమితమై కాలం వెళ్ళబుచ్చుతున్నారని ఆరోపించారు. దాంతో రైతుల నిరక్షరాస్యతను ఆసరాగా తీసుకొని నకిలీ విత్తన విక్రయదారులు ఆకర్షనీయమైన సంచుల్లో నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అదనుకు వర్షాలు పడక పోవడంతో ఇప్పటికే నాటిన విత్తనాలు మొలకెత్తక మళ్ళీమళ్ళీ రెండు, మూడుసార్లు విత్తనాలు నాటిన రైతులు నకిలీ విత్తనాలతో మరింత నష్ట పోతున్నారని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారుల నిరంతర పర్యవేక్షణ, తనిఖీల వల్లనే నకిలీ విత్తనాలకు, ఎరువులకు అడ్డుకట్ట వేయడం సాధ్యమని, కనుక అధికారులు యుద్ధప్రాతిపదికన తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.




## కెసిఆర్ ప్రధాని కావాలని మహారాష్ట్ర నుండి పాదయాత్ర చేపట్టిన దంపతులు స్వాగతించిన ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని., పెద్దపెల్లి జిల్లా: జూన్ 7 (వాయిస్ టుడే) మహారాష్ట్ర చంద్రపూర్ వాసులు బాబారాం మస్కి, శోభారాణి దంపతులు కెసిఆర్ దేశ ప్రధాని కావాలని చంద్రపూర్ నుంచి హైదరాబాద్ ప్రగతి భవన్ వరకు సంకెళ్లతో చేపట్టిన పాదయాత్ర శుక్రవారం రామగుండం నియోజకవర్గానికి చేరుకున్నారు సందర్భంగా ఎమ్మెల్యే చందర్ వారిని స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్, బిజెపి పాలిత ప్రాంతాల్లోని ప్రజలు బానిస సంకెళ్లతో, సంక్షేమానికి నోచుకోలేక ఇబ్బందులు పడుతున్నారనడానికి సంకెళ్లతో ఈ దంపతులు చేపట్టిన పాదయాత్ర ఉదాహరణగా నిలుస్తుందన్నారు. మహారాష్ట్రలో ఆకలి చావులు తీవ్రమైన స్థితిలో ఉన్నాయని, కెసిఆర్ తోనే ఈ స్థితిని అధిగమించవచ్చునన్నారు. మహారాష్ట్ర ప్రజలు సీఎం కేసీఆర్ మద్దతుగా నిలవడం.. దేశ సంక్షేమానికి ఆహ్వానం పలకడమన్నారు. రాబోయే కాలంలో మహారాష్ట్రలో బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది, ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కొమ్ము వేణుగోపాల్, దొంత శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, అడ్డాల గట్టయ్య, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, నూతి తిరుపతి, జేవి రాజు, కలువల సంజీవ్, రాకం వేణు, కెక్కర్ల రాజ్ కుమార్, అచ్చ వేణు, ధరణి జలపతి, దొమ్మేటి వాసు తదితరులున్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా

### భారీ సంఖ్యలో ధర్నాలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు.

### అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని,పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి




సూర్యాపేట ,జులై 7(వాయిస్ టుడే): సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మిక సిఐటియు అనుబంధ సంఘం సమస్యలను వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం మహా ధర్నా నిర్వహించారు,ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అనంతల మల్లయ్య,ప్రధాన కార్యదర్శి యలక సోమయ్య గౌడ్ లతో ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సంయుక్తంగా మాట్లాడారు,భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులందరూ తమ హక్కుల కోసం పోరాటం చేయాలని అన్నారు,వెల్ఫేర్ బోర్డులో 1800 కోట్ల రూపాయలు కార్మికుల కోసం ఖర్చు చేయాలని అన్నారు,వెల్ఫేర్ బోర్డులో నమోదైన భవన నిర్మాణ కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి వెల్ఫేర్ బోర్డు నిధుల నుండి 5000/ రూపాయలు పెన్షన్ మంజూరుచేయాలని,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇళ్ల స్థలాలు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు,ప్రభుత్వ హామీ మేరకు మోటార్ సైకిళ్ల మంజూరు,అన్ని ప్రజా సంఘాలతో అడ్వైజర్ కమిటీ,బోగస్ వెల్ఫేర్ బోర్డు కార్డును తొలగింపు,పెండింగ్ క్లైములకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు జరిగిన భవన నిర్మాణ కార్మికుల ధర్నా తొలిమెట్టేనని రానున్న రోజులలో ఈ సమస్యలు పరిష్కారం కానున్నట్లయితే మరో ఉద్యమానికి రూపకల్పన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. జిల్లాలోని కార్మికులంతా కలిసికట్టుగా ఈరోజు వందల సంఖ్యలో పాల్గొన్నందున అందరికీ ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లకావత్ బాలాజీ నాయక్ సుజాత సోమపంగు రేణుక జడ్డు బాలసౌరిరెడ్డి ఒగ్గు సైదులు వల్లెపు శ్రీనివాస్ జంజనం కోటేశ్వరరావు, వెంకన్న షేక్ సత్తార్ షేక్ నాగులు మీరా, లింగయ్య శేఖర్ రమేష్ పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు పరిశీలించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గం 40వ డివిజన్‌లో దసరా రోడ్‌లో జరుగుతున్న సిసి రోడ్ల పనులను పరిశీలించి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానికులతో ముచ్చటించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ చేస్తున్న అభివృద్ధి పనులకు వారు అభినందనలు తెలియజేశారు తదనంతరం ఉర్సు బండ్ ప్రాంతంలోని దోబీ ఘాట్ ను పరిశీలించి అదే డివిజన్ లోని ఉప్పరోని కుంటలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి దానిని మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ మరుపల్ల రవి,డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్ నాయకులు కోరే కృష్ణ మరుపల్ల గౌతమ్ వంగరి సురేష్ పోగుల రాజు వెలుపుగొండ నరసింహ పొలేపక రాము కుమార్ తదితరులు ఉన్నారు.

## కోదాడలో వ్యాపారవేత్త మృతి



కోదాడ, జూలై 7 (వాయిస్ టుడే): కోదాడ ప్రముఖ వ్యాపార వేత్త కందికొండ సత్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో వైద్యం పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు ,పట్టణ ప్రముఖులు, సిపిఎం నాయకులు జుట్టుకొండ బసవయ్య ,వై వీరాంజనేయులు, సాయి, రాధమ్మ, నీలావతి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. సత్యనారాయణ గుప్తా స్వగ్రహం చిలుకూరు మండలం పోలేని గూడెం. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అదుముకున్నాయి.



## జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మునగాల 07 జులై 2023 (వాయిస్ టుడే) ప్రతినిధి :- గ్రామపంచాయతీ కార్మికుల వేతనం పెంచి పర్మినెంట్ చేయాలని రాష్ట్ర జేఏసీ సమ్మె పిలుపులో భాగంగా మునగాల మండల కేంద్రంలో సమ్మె శిబిరంలో ఐ ఎఫ్ టి యూ నాయకులు డి రవి, సి ఐ టి యు నాయకులు స్వరాజ్యం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సఫాయి కార్మికులు నిజమైన దేవుళ్ళని సెల్యూట్ పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, స్వచ్ఛభారత్ లో ముందు బాగాన ఉన్న పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీవో నెంబర్ 60 ప్రకారం 19600 వేతనం పెంచి, పిఎఫ్ ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతి కార్మికులకు ప్రమాద భీమా 10 లక్షలు సాధారణ మరణానికి ఐదు లక్షలు, బట్టలు, చెప్పులు, ఆయిల్, సబ్బులు, పరికరాలు ఇవ్వాలని సూచించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పరోక్షంగా అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుదాం సరికాదని వారన్నారు. తమన న్యాయమైన డిమాండ్ల కోసం మాత్రమే సమ్మెలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు గురవమ్మ, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, రాజేష్, ముత్తయ్య, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ట్రై సైకిల్ బ్యాటరీ సైకిల్ పంపిణీ...!

పెద్దపల్లి జిల్లా: జూన్ 7 (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని ఎన్టిపిసి కాకతీయ భవన్లో ఎన్ టి పి సి. సి.ఎస్. ఆర్. సి.డి ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిల్ బ్యాటరీ సైకిల్ అవయవాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు నాలుగు వేల రూపాయల పింఛను అందిస్తుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. ఎన్టీపీసీ యాజమాన్యం ప్రభావిత గ్రామాలు ప్రాంతాల అభివృద్ధి తో పాటు పేద వారికి సహాయ సహకారాలు అందించడం సంతోషకరం అని అన్నారు. యువతి యువకుల స్కిల్ డెవలప్‌మెంట్ ఎన్టీపీసీ యాజమాన్యం ట్రైనింగ్ సెంటర్ లు ఎర్పాటు చేయ?లన్నారు. అలింక సంస్థ ద్వారా దివ్యాంగుల ట్రైసైకిల్లు బ్యాటరీ సైకిల్లు కృతిమ అవయవాలు అందించండం జరుగిందన్నారు. రామగుండం నియోజకవర్గంలోని పేద ప్రజల దివ్యాంగుల మహిళలు సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగీ అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ భూమయ్య ఎన్టీపీసీ అధికారులు అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారుద.

## ఎమ్మార్పీఎస్ 29 ఆవిర్భావ సంబరాలు!



గోదావరిఖని. జూన్ 7 (వాయిస్ టుడే న్యూస్) ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవం మరియు మహాజన నేత మందకృష్ణ మాదిగ 58వ జన్మదిన సంబరాలను గోదావరిఖని రామగుండంలో వాడ వాడల ఘనంగా నిర్వహించారు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ ముల్కల శ్రావణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి గుండ్ల రాకేష్ మాదిగ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మంద రవికుమార్ వేడుకలను నిర్వహించారు. జెండాను గుండ్ల రాకేష్ ఎగరవేయగా, మందు రవికుమార్ కేకు కట్ చేశారు. ఎమ్మార్పీఎస్ అభివృద్ధి వేడుకలు కాశి పల్లె ఎన్ టి పి సి లో ఘనంగా నిర్వహించారు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని నాయకులు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ అధికార ప్రతినిధి కాజీపేట రాజయ్య, పల్లె బాపు మాదిగ, బూడిద శ్రీకాంత్, విద్యార్థి సంఘం గుండ్ల మల్లికార్జున్, గద్దల అనిల్ కుమార్, కామ్పల్లి శ్రీనివాస్, సాగర్, మహేష్, వంశీ, నిర్మల్, చింటూ పాల్గొన్నారు

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం 8 జూలై 2023

# బీబీపేట్ లో మున్నూరు కాపు సంఘానికి చెందిన 20కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

కామారెడ్డి జిల్లా:జులై07 (వాయిస్ టుడే ప్రతినిధి) బీబీపేట్ మండల కేంద్రానికి చెందిన షేర్ గల్లి మున్నూరు కాపు సంఘానికి చెందిన 20 కుటుంబాలు 50మంది వారి కుటుంబ సభ్యులు కలిసి మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. షబ్బీర్ అలీ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చు కున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్నూరు కాపులకు ఎలాంటి ప్రత్యేక పథకాలు అందలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం మున్నూరు కాపులకు చిన్న చూపు చూస్తుందని మా బతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావాలని. స్వచ్ఛందంగా ఈరోజు మీరు కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. కామారెడ్డి నియోజకవర్గం నా హయాంలోనే అభివృద్ధి చెందిందని తాగునీరు కానీ కరెంటు సమస్య గాని శాశ్వతంగా రాకుండా చేశానన్నారు.

మరోసారి మీరందరూ కలిసి అవకాశం ఇస్తే నా చిరకాల స్వప్న మైన కామారెడ్డి నియోజకవర్గానికి సాగునీరు అందిస్తానని అన్నారు. మీపిల్లల భవిష్యత్తు కు బంగారు బాట పాడాలంటే ఈసారి తప్పనిసరి కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ పెన్షన్లు 4000రూపాయలు ఇస్తాం. 500 కే వంట గ్యాస్ సిలిండర్ ల అందిస్తాం. ఒకే విడతలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తాం. అర్హులందరికీ పక్కా ఇల్లు కట్టిస్తాం ఇంటి స్థలం ఉన్నవారికి నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు అందిస్తాం. మీరందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుతారి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమాగౌడ్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు సలీం, మాజీ ఎంపీటీసీ చంద్రగౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్, రమేష్, అరుణ్ తతిదరులు పాల్గొన్నారు.



## మోడి దిష్టిబొమ్మ దహనం...!

గోదావరిఖని, జూన్ 7 (వాయిస్ టుడే) నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ పై అవలంబిస్తున్న అప్రజాస్వామిక వ్యవస్థ కి వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాజీముద్దిన్, కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీశ్ ఆధ్వర్యంలో ఖని చౌరస్తాలో మోడి దిష్టిబొమ్మని దహనం చేశారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు యం యస్ రాజ్ ఠాకూర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత మాజీ ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ పై మోడీ ప్రభుత్వం రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు నమోదు చేసి గుజరాత్ కోర్టులో రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడం జరిగింది. రాహుల్ గాంధీ న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు, మోదీ ప్రభుత్వం CBI Ed IT ఉపయోగించుకొని ప్రతి పక్ష నాయకులని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మి తాటాకు చప్పుళ్లకు బయ పడేదు లేదు అని అన్నానుద. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## గ్రామ పంచాయితీ భవన భూమి పూజ..!

పెద్దపల్లి జిల్లా: జూన్ 7 (వాయిస్ టుడే న్యూస్) జూలపెల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో MGNREGS నిధుల ద్వారా 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి భూమి పూజ మరియు MGNREGS ద్వారా 25 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్ల ను మరియు CDP నిధుల ద్వారా 4 లక్షల రూపాయలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్ ని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ రఘువీర్ సింగ్,ఎంపీపీ రమాదేవి-రాంగోపాల్ రెడ్డి,మండల పార్టీ గౌరవాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి,వైస్ ఎంపీపీ మొగురం రమేష్,అనుబంధ సంఘాల అధ్యక్షులు తమ్మడవేని మల్లేశం,కత్తెర్ల శ్రీనివాస్, కరాటే లక్ష్మణ్,సర్పంచ్ శకుంతల-రవి, ఉప సర్పంచ్ వనిత-సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మెండే ఓదెలు,నాయకులు మెండే లచ్చయ్య,మెండే తిరుపతి, శ్రీకాంత్, మల్లేష్, భూమయ్య, పడాల తిరుపతి, మల్లయ్య,పోచాలు, ఐలయ్య,సర్పంచ్ లు సంతోష్ రావు, జ్యోతి బసు,ఉప సర్పంచ్ అడువాల తిరుపతి,మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ల రాములు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులున్నారు.





## ఘనంగా శ్రీ సంతోషిమాత వార్షికోత్సవం

### భిక్కనూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గజవాడ నాగరాజు

కామరెడ్డి, జూలై 07. (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా బిక్కనూరు పట్టణంలో శు క్రవారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులైన గజవాడ నాగరాజు ఆధ్వర్యంలో నగరేశ్వర మందిరంలో కల శ్రీ సంతోషిమాతకు హెూమంతో కార్యక్రమం ప్రారంభ చేసి మాతాకు విశిష్టమైన పూజ కార్యక్రమాలు చేసి సుహాసినీలు ఓడి బియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పట్టణవాసులంతా పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం వచ్చిన వారందరూ మహా ప్రసాదం స్వీకరించారు.ద

## రాహుల్ గాంధీ నీ చూస్తే మోడీకి భయం

### మక్తల్ నియోజకవర్గ యువ నాయకులు కావలి రవి



మక్తల్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని చూస్తే ప్రధాన మంత్రి మోడీకి వణుకు పుడుతుందని'మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు"కావలి రవి" వ్యాఖ్యానించారు. శుక్రవారం గుజరాత్ హై కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మాట్లాడుతూ పార్లమెంట్ లో రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ న్యాయ వ్యవస్థపై పెత్తనం చేస్తూ రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకుంటూ ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చేలా ప్రభావితం చేస్తున్నారని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ విధానాలు కార్పోరేట్ల కొమ్ము కాసేలా ఉన్నాయన్నారు. అదానీకి దోచి పెట్టిన సొమ్ముపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు దమ్ముంటే మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పేద ప్రజల కోసం పని చేసే నిఖార్సయిన నేత రాహుల్ గాంధీ మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు




## జర్నలిస్టుల పిల్లలకు వందశాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

### టీ డబ్లు జే ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్

పెద్దపల్లి జూలై 07 జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్స్ లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ ఫీజు వందశాతం రాయితీ ఇవ్వాలని టీ డబ్ల్యు జే ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్ లు కోరారు.ఫీజు రాయితీ విషయమై శుక్రవారం డీ ఈ ఓ కార్యాలయం సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్ట్ వృత్తిని నమ్ముకుని నిత్యం ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా వుంటున్న జర్నలిస్ట్ లు చాలీ చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అర్హులైన జర్నలిస్టుల పిల్లలకి స్కూల్ ఫీజులో

రాయితీ అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా సభ్యులు నూక రామదాసు, సుంక శ్రీధర్, పల్ల మహేష్,షాబీర్ భాష, గోపికృష్ణ, సుమన్, సబ్బు సతీష్, సంతోష్, సీనియర్ జర్నలిస్ట్ మధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దొంగల బీభత్సం



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన ఈగ మల్లయ్య శుభకార్యం నిమిత్తం ఈ నెల నాలుగో తేదీన తన కుటుంబ సభ్యులతో కలిసి గోదావరిఖనికి వెళ్లారు. గురువారంరోజు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న నగదు 11 లక్షల రూపాయలు, ఆరు తులాల బంగారం, 25 తులాల వెండి చోరీకి గురయ్యాయని సుల్తానాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వగా హుటా హుటిన తమ సిబ్బందితో పాటు క్లూస్ టీంతో పాటు స్థానిక సీఐ జగదీష్, ఎస్సైలు విజయేందర్ , అశోక్ రెడ్డి , ఆధ్వర్యంలో ఇంట్లో తనిఖీలు చేసి ముమ్మరంగ గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నిందితులను తొందరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు.

## 10 నుంచి బియ్యం పంపిణీ



కామారెడ్డి జిల్లా: జులై 07(వాయిస్ టుడే ప్రతినిధి) ఆహారభద్రత కార్డులో పేరున్న ఒక వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా జులై 10 వ తేదీ నుంచి పంపిణీ చేస్తుందని జిల్లా సివిల్ సప్లయ్ అధికారిని పద్మ తెలిపారు. రేషన్ డీలర్లు బియ్యం అర్హత గల లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## అనీమియాతో బాధపడుతున్న వృద్ధురాలికి సకాలంలో రక్తాన్ని అందజేసిన ఆర్మీ జవాన్ కృష్ణ



కామారెడ్డి జిల్లా: జులై 07(వాయిస్ టుడే ప్రతినిధి) నిజామాబాద్ జిల్లా చాంద్రయన్ పల్లి గ్రామానికి చెందిన దేవవ్వ (60) అనీమియా వ్యాధితో బాధపడుతుండడంతో వారికి కావలసిన ఏ పాజిటివ్ రక్తాన్ని కామారెడ్డి జిల్లా గాంధారి మండలం బూర్గుల్ గ్రామానికి చెందిన ఆర్మీ జవాను కృష్ణ మానవత దృక్పథంతో స్పందించి నిజామాబాద్ కు వెళ్లి ఆయుష్ బ్లడ్ బ్యాంకులో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మరియు రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. ఈ దేశం కోసం సైనికుడిగా విధులను నిర్వహించడమే కాకుండా,ఆపదలో ఉన్న వృద్ధురాలి ప్రాణాలను కాపాడడం కోసం రక్తాన్ని అందించడం అభినందనీయమని రక్తదాత కృష్ణకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు, కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తరపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్, ఆయుష్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు సురేష్ లు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రాలపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

### పుల్కల్ ఎంపిటిసి శ్రీనివాస్ చారి



పుల్కల్: రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలలో ఉన్న చిన్నపిల్లలకు గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను నియమించింది అట్టి అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలకు విద్యా నేర్పించడంతోపాటు గ్రామంలో ఉన్న బాలింతలకు .గర్భవతులకు .ప్రతిరోజు నాణ్యతతో కూడిన పాలు. గుడ్లు. బాలామృతం. చిన్నపిల్లలకు నాణ్యత గల పౌష్టికాహారం అందజేయడం జరుగుతుంది. దీన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన .ఎన్ ఎస్ యు ఐ నాయకులు అంగన్వాడి కేంద్రాలలో తిరుగుతూ అట్టి కేంద్రాలలో నాణ్యతలేని సరుకులు అందిస్తున్నారని అట్టి సరుకులను తిన్న అన్యం పుణ్యం ఎరుగని పసిపాపలకు సరఫరా చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని .ఎన్ ఎస్ యు ఐ నాయకులు అనడం ఎంతవరకు సమంజసం అని పుల్కల్ ఎంపిటిసి శ్రీనివాస్ చారి తీవ్రంగా మండిపడ్డారు శు క్రవారం నాడు పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న నాలుగు అంగన్వాడి కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ .ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యతతో కూడిన సరుకులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు లేనిపోని తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు ఒకరిపై ఆరోపణలు చేసే ముందు నిజాలను తెలుసుకొని పూర్తి ఆధారాలతో విమర్శించాలన్నారు ఇకముందు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే తాము చూస్తూ ఊరుకోబోమని ఆయన తీవ్రంగా మండిపడ్డారు మీకు దమ్ము ధైర్యం ఉంటే చర్చలు పెట్టి ఆధారాలు చూపించాలన్నారు తాము చర్చలకు ఎప్పుడైనా ఎక్కడికైనా రావడానికకి సిద్ధంగా ఉన్నామన్నారు ఇకముందు తప్పుడు ఆరోపణలు చేస్తే మాత్రం తాము చూస్తూ ఊరుకోబోమన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మహేష్ బాబు టిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ యూత్ అధ్యక్షులు మహమ్మద్ అబిక్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లోకేష్ నాయకులు రాజారాం మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను ఆపలేవు

**- అక్రమ అరెస్టులు- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వంద్వ నీతికి నిదర్శనం.**

**- ఎం సి పి ఐ యు రాష్ట్ర కమిటీ సభ్యులు మలవత్ జబ్బర్ నాయక్**



కామారెడ్డి పట్టణం (వాయిస్ టుడే): అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని అక్రమ అరెస్టులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొంగ వైఖరికి నిదర్శనమని ఎన్సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మలావత్ జబ్బర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం దేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ దోపిడి పెట్టుబడిదారులకు అండగా ఉండడమే కాకుండా, రేపు జరగబోయే ప్రధానమంత్రి మోడీ వరంగల్ జిల్లా పర్యటనను దృష్టిలో పెట్టుకొని నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలంలోకామ్రేడ్ కన్నం వెంకన్న ని, నల్లబెల్లి మండలంలో కామ్రేడ్ దామ సాంబయ్య ని, దుగ్గొండి మండలంలో కామ్రేడ్ కుసుంబ బాబూరావు ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇతర మండలాల ఎం సి పి ఐ యు నాయకత్వాన్ని ముందస్తు అరెస్టులు చేయడానికి పోలీస్ స్టేషన్ రావాలని ఫోన్ కాల్స్ చేసి భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమేనని, ఇది సరైన విధానం కాదని జబ్బర్ నాయక్ ఒక సంయుక్త ప్రకటన లో తెలిపారు. అక్రమంగా అరెస్టు చేసినటువంటి వారిని వెంటనే పంపించాలని, ముందస్తు అరెస్టులను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సమాజంలో ప్రజాస్వామ్యాన్ని గౌరవించేది కేవలం కమ్యూనిస్టులే అన్న నిజాన్ని పాలకులు, ప్రభుత్వ అధికారులు ముఖ్యంగా పోలీసు యంత్రాంగం గమనించాలని కోరరు.

ప్రధానమంత్రి మోడీ సభను విజయవంతం చేయడానికి, కెసిఆర్ ప్రభుత్వం అక్రమ అరెస్టులను చేయిస్తున్నదని, ఇది వీరి ఇద్దరి మధ్య ఉన్నటువంటి కుమ్మక్కు రాజకీయాలకు, ద్వంద్వ నీతికి నిదర్శనమని, ప్రజలు వీరి ప్రజా వ్యతిరేక విధానాలను పరిశీలిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెప్తారని అన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలు

ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

13 మంది హెల్త్ సూపర్ వైజర్ లకు పీఆర్ఓ బాధ్యతలు

మెటర్నిటీ సర్వీస్ ఎక్జిక్యూటివ్ లుగా నామకరణం

ప్రసూతి విభాగం నుంచి అమలు

ప్రభుత్వ ఆసుపత్రులపై మరింతగా నమ్మకం కల్పించడమే లక్ష్యం



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ జులై 7 (వాయిస్ టుడే):** స్వరాష్ట్రం తెలంగాణలో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో అధునాతన వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. కార్మిక క్షేత్రం సిరిసిల్ల జిల్లా కేంద్రంతో సహా జిల్లాలోని వేములవాడ ఏరియా ఆసుపత్రి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పేద ప్రజలకు మెరుగైన సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం వైద్య పరికరాలను సమకూర్చబడ్డాయి. ఫలితంగా ఓపి మూడు రేట్లు పెరిగింది. సంస్థాగత ప్రసవాల సంఖ్య 42 శాతం నుంచి 62 శాతం పైగా పెరిగింది.అనేక సదుపాయాలు ఉన్నప్పటికీ ఇప్పటికీ కొందరు ప్రజలు అరకొర సౌకర్యాలు ఉన్న ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించడంపై జిల్లా కలెక్టర్ క్షేత్ర పరిశీలన, అధ్యయనం తో పాటు కారణాలను అన్వేషించారు. రోగులు ఆసుపత్రి కి వచ్చాక ఎవ్వరినీ సంప్రదించాలో తెలియకపోవడం, వైద్య సిబ్బంది రోగుల పట్ల వ్యవహరించే విధానం, తీసుకునే కేర్ లో కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించారు. రోగులను రిసీవ్ చేసుకునే విధానంలో, సేవలు అందించే విషయంలో కొన్ని మార్పులు రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.మంత్రి శ్రీ కే టి ఆర్ సూచన మేరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక పబ్లిక్ రిలేషన్ వ్యవస్థ ఉండాలని కలెక్టర్ భావించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న హెల్త్ సూపర్ వైజర్ లకు ప్రజా సంబంధాల అధికారి బాధ్యతలను అప్పగించనున్నారు. వీరికి మేటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ గా నామకరణ చేశారు.

మొదటగా ప్రసూతి సేవలకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక పిఆర్ వ్యవస్థను ప్రారంభించాలని భావించి , ఆదిశగా చర్యలు చేపట్టారు.సిరిసిల్లలో జిల్లా ఆసుపత్రిలో 8 మంది, వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో 5 మంది హెల్త్ సూపర్ వైజర్ లకు పిఆర్ఓ లుగా బాధ్యతలు అప్పగించారు.3 షిఫ్ట్ లలో 24 గంటలు ఆసుపత్రులలో అందుబాటులో ఉంటూ గర్భిణులకు సేవలు అందించనున్నారు. హెల్త్ సూపర్ వైజర్ లను, వారి సహాయకులనుసులభంగా గుర్తించేలా వారికి ప్రత్యేక డ్రెస్ ఏర్పాటు చేస్తున్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ లకు బ్లెజ్ కోట్, సహాయకులుగా ఉండే నర్సింగ్ విద్యార్థులకు స్లీవ్ లెస్ బ్లేజ్ ను డ్రెస్ కోడ్ గా ఇప్పటికే ఖరారు చేశారు. హెల్త్ సూపర్ వైజర్ లకు సహాయకులు గా నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఉంటూ తమ శిక్షణ లో భాగంగా సోషల్ సర్వీస్, సోషల్ మేనేజ్ మెంట్ నైపుణ్యాల మెరుగుపరచుకునేలా ప్లాన్ చేశారు. గర్భిణులకు అందించే వైద్య సేవలపై కూడా అవగాహన పెంచుకోనున్నారు. గర్భిణీలు రాగానే వారిని ప్రేమపూర్వకంగా రిసీవ్ చేసుకోవడం, ఆసుపత్రి రాకకు గల కారణాలను తెలుసుకోవడం. వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు వారి వెన్నంటే ఉంటూ వారికి కావాల్సిన ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ సేవలను అందించనున్నారు. సోమవారం నుండి వారం రోజుల పాటు ట్రయల్ రన్ నిర్వహించి...వచ్చే ప్రజా స్పందన నుంచి పిఆర్ వ్యవస్థను అమలులో లోటు పాట్లను సమీక్షిస్తూ పిఆర్ వ్యవస్థను మరింత పటిష్టపరిచి ప్రజారోగ్య వ్యవస్థను ప్రజల చెంతకు చేర్చి ప్రభుత్వానికి, ప్రభుత్వ ఆసుపత్రులకు మంచి పేరు వచ్చేలా, నమ్మకం కల్పించడమే లక్ష్యం గా జిల్లా కలెక్టర్ పని చేస్తున్నారు. తద్వారా గర్భిణీలు అందరూ ప్రభుత్వ ఆసుపత్రులలోనే సంస్థాగత ప్రసవాలు అయ్యేలా మిషన్ 80 పర్సెంట్ లక్ష్యం నెరవేరేలా జిల్లా కలెక్టర్ కృషి చేస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలోనే సంస్థాగత ప్రసవాలు చేయడం, మొదటి కాన్పులో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం వల్ల పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూడాలన్నది ప్రధాన లక్ష్యంగా ఈ పైలట్ ప్రాజెక్టు ను చేపడుతున్నారు.

## భూ క్రమబద్ధీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

రాష్ట్ర భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్ ధ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లకు సూచనలు




**భువనగిరి, జూలై 7 (వాయిస్ టుడే ప్రతినిధి):** భూ క్రమబద్ధీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం నాడు ఆయన జిల్లా కలెక్టరతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీఓ 58, 59, 76, 118 క్రింద భూ క్రమబద్ధీకరణ, ధరణి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ 59 క్రింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని, అలాగే లక్ష లోపు చెల్లించాల్సిన దరఖాస్తుదారులకు సైతం నోటీసులు జారీ చేసి త్వరితగతిన చెల్లించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జీఓ 58 క్రింద లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020 కు పొడిగిస్తూ జీఓ 58, 59 ,76 కింద ప్రభుత్వం మరో మారు స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల లోపు అర్హులను ఎంపిక చేయాలని, అలాగే జీఓ 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15 రోజుల లోపు పూర్తి చేయాలని అన్నారు. ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిలో కొత్తగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న, చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు నాగేశ్వరాచారి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


## వినియోగదారులకు నిరంతర విద్యుత్తు సేవ

సెస్ కృషి అభినందనీయం!.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్శక్తి రంగంలో విప్లవాత్మక మార్పు!

వేములవాడ అర్బన్ మండల సెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన చెన్నమనేని రమేష్ బాబు



**వేములవాడ జులై 7 (వాయిస్ టుడే):** వడ అర్బన్ మండల చెస్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రమేష్ బాబు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన అర్బన్ సెస్ కార్యాలయానికి సహకరించిన సెస్ చైర్మన్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ 52 ఏండ్ల చరిత్ర కలిగిన మన సెస్ సహకార సంస్థకు రాబోయే మరో 50 ఏండ్లకు అవసరమైన నూతన సంస్కరణలు చేయవలసిన సవాళ్లు కూడా మన ముందు ఉన్నాయని వాటిని అధిగమించే విధంగా మన మంత్రి వర్యులు కేటీఆర్ గొప్పగా సహకారం అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యుత్శక్తి రంగంలో విప్లవాత్మక మైన మార్పులు తీసుకొచ్చి 9 ఏండ్ల లొనే విద్యుత్శక్తి ని ఇతర రాష్ట్రాలకు అమ్ముతున్నామనంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కార్య దక్షత కు నిదర్శనం అని అన్నారు. రైతులకు నిరంతరం ఉచితమైన, నాణ్యమైన విద్యుత్ అందిస్తూ రివర్స్ పంపింగ్ ద్వారా చుక్క వర్షం పడకున్న మిడ్ మానేరు లో 25 టిఎంసి ల నీళ్లను పెట్టుకున్నామంటే తెలంగాణ వస్తే ఎం వచ్చిందో అర్థమవుతున్నారు. సెస్ సంస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని చూస్తున్న పాలక వర్గానికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సెస్ ఎం.డి రామకృష్ణ, ఎంపీపీ బూర వజ్రమ్మ-బాబు, జెడ్ పి టి సి మ్యాకల రవి, వైస్ ఎంపిపి ఆర్సి రావు, సర్పంచ్ స్వయంప్రభ, మున్సిపల్ చైర్మన్ రామతీర్తపు మాధవి, రాజు, ప్యాక్స్ చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు, సెస్ డైరెక్టర్లు రేగులపాటి హరిచారన్ రావు, ఆకుల దేవరాజం, ఆకుల గంగారాం, పొన్నాల శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, నాయకులు సెస్ సిబ్బంది పాల్గొన్నారు.



**భువనగిరి, (వాయిస్ టుడే ప్రతినిధి):** బెంగాల్ నుండి సికింద్రాబాద్ వెళ్తున్న ఫలక్నామ రైలు,భువనగిరి మండలం బోమ్మాయిపల్లి - పగిడిపల్లి మధ్యలో రైలుకు అగ్ని ప్రమాదం సంభవించడం జరిగింది. పగిడిపల్లి సమీపంలోకి రాగానే రైలు నుంచి పొగలు కమ్ముకోవడంతోరైలును నిలిపివేసిన లోకో పైలెట్ విషయాన్ని తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకొని రైల్వే అధికారులతో ప్రమాదం జరిగిన తీరును తెలుసుకొని అక్కడ పరిస్థితిని పరిశీలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పేదలు తిరగబడాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పిలుపు

**జూలై, 07 (వాయిస్ టుడే) :** పేదల కడుపులు కాస్తూ కూస్తో నింపుతున్న రేషన్ బియ్యం కూడా హితన్ ఆయిల్ కు ఉపయోగించి ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వంపై పేదలు, వ్యవసాయ కూలీలు, ప్రజలు తిరుగుబాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్. వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల క్రితం పేదల సంక్షేమం కోసం, వారి ఉపాధి కోసం, వారి హక్కుల కోసం పనిచేస్తామని మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన మతోన్మాద బిజెపి ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు దేశంలో ప్రజల పైన అనేక రకాలైన భారాలు మోపుతూ ప్రాంతీయ వాదం, జాతుల, మతోన్మాద సమస్యలను ముందుకు తెచ్చి ప్రజల మధ్యన, ప్రాంతాల మధ్యన చిచ్చు రేపుతూ మహిళలపైన, దళితులపైన, అభ్యుదయ లౌకిక శక్తుల పైన, కవులు కళాకారుల పైన దాడులు కొనసాగిస్తూ, హత్యలు చేస్తూ ప్రజల ప్రాథమిక హక్కులనే కాలరాస్తున్నదని




విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రను నిరంతరం చూస్తున్నదని ఆవేదన వెలుబుచ్చారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్య పోరాటాలలో కలిసి రావాలని కోరారు. రాష్ట్రంలో కనీస వేతనాల చట్టం సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇల్లు లేవని గుర్తించిన ఈ ప్రభుత్వం కేవలము మూడు లక్షలు ఇండ్లు నిర్మాణం చేసి 33 వేల ఇళ్లను పంపిణీ చేస్తే ఏ విధంగా సరిపోతాయని, ప్రజలు ఎక్కడ నివసిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 13 లక్షల పైగా మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసము దరఖాస్తు పెట్టుకున్నారని వారందరికీ కూడా ఇల్లు ఇవ్వాలని అన్నారు. గృహలక్ష్మి పథకంలో విధివిధానాలు మార్చి ఇంటి స్థలం ఉన్న ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరినారు. ఇప్పుడున్న పరిస్థితులలో విద్యా, వైద్యం, ఉపాధి ప్రజలకు అందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్తంగా కూలీ, భూమి పోరాటాలు ఉధృతంగా నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్న అక్కడ ఎర్రజెండాలు పాతి ఆ భూములన్నింటినీ పేదలకు ఇండ్ల స్థలాల కోసం, సాగు భూమి కోసం పంపిణీ చేస్తామని ప్రభుత్వానికి వెంకట్రాములు హెచ్చరిక చేశారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు , రాచకొండ రాములమ్మ జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ , పల్లెర్ల అంజయ్య జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, కూకుట్ల చౌక్కాకుమారి జిల్లా కమిటీ సభ్యులు రాపోతు పద్మ , బోయ యాదయ్య , కలుకూరి రామచంద్రం, దొడ్డి బిక్షపతి , కొండపురం యాదగిరి , మెతుకు అంజయ్య , బొమ్మకంటి లక్ష్మీనారాయణ , బొల్లెపల్లి కిషన్ , మానే సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

బి: పంచాయతీ కార్మికుల ఆవేదన..



**సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం:** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరావధిక సమ్మె శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తాము రాత్రి పగలు తేడా లేకుండా పనిచేసిన పనికి తగ్గ వేతనం లేక చాలీచాలని వేతనాలతో తాము పనిచేస్తున్నామన్నారు ఇంత చాకిరీ చేసిన తమకు కనీస వేతనం నెలకు రూ 26,000 ఇవ్వాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎస్ఐపీఎఫ్ గుర్తింపు కార్డులు వంటి సౌకర్యాలు కల్పించాలని వారన్నారు పెరిగిన ధరలకు అను గు లంగా కనీస వేతనాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఈ సమ్మెను విరమించబో మన్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పుల్కల్ ఉమ్మడి మండల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## తుది మెరుగులు దిద్దుకుంటున్న1,200 డబల్ బెడ్ రూం ఇండ్ల ప్రణాళిక!

వేములవాడ పట్టణ అభివృద్ధిపై సమీక్ష.. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్



**రాజన్న సిరిసిల్ల, జులై 7 (వాయిస్ టుడే):** వేములవాడ పట్టణంలో మిగిలిపోయిన రోడ్లు, డ్రైనేజ్, జంక్షన్ల సుందరీకరణ, వచ్చే వారం మంత్రివర్యులు కేటీఆర్ పర్యటనకు సంబంధించి సన్నాహాలు తదితర సమస్యలపై ఎం.ఎల్.ఏ తో పాటు మున్సిపల్ చైర్మన్ రామ తీర్థపు మాధవి రాజు, కౌన్సిలర్స్ అజయ్, యాచమనేని శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు పుల్కం రాజు చర్చించారు. ప్రధానంగా 1,200 మందికి ఇండ్ల పట్టాలు, గృహ నిర్మాణాలకు సంబందించిన విధి విధానాలను రూపకల్పన చేయడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. త్వరలో దీనికి సంబందించిన సమగ్ర సమాచారం, విధి విధానాలు, దరఖాస్తు ప్రక్రియ అధికారికంగా ప్రకటించడం జరుగుతుంది.ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ కీమ్య నాయక్, ఆర్.డీ.వో పవన్ కుమార్, జిల్లా గృహ నిర్మాణ ఇంచార్జ్ భాస్కర్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈ.ఈ సాంతయ్యలు పాల్గొన్నారు.

## ఫలక్నామ ఎక్స్ప్రెస్‌కు తప్పిన రైల్వే పెను ప్రమాదం

ఆరు భోగీలు పూర్తిగా దగ్ధం.. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు....

ఊపిరి పీల్చుకున్న రైల్వే ప్రయాణికులు..

ఇది మానవత పిదమా లేక అగంతకులు చేసిన పనేనా....?

**భువనగిరి, జూలై 7 (వాయిస్ టుడే ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లాలో బొమ్మాయి పల్లి పగిడిపల్లి మధ్యలో ఫలక్నామా ఎక్స్ప్రెస్ భోగి లకు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఘోర రైలు ప్రమాదం తప్పింది. రైలు ప్రమాదంలో ఐదు బోగీలు పూర్తిగా కాలిపోయి మరొక భోగి పాక్షికంగా కాలిపోయింది. ఏలాంటి ప్రాణనష్టం జరగకపోగా ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు సూచించారు. హౌరా నుండి బయలుదేరిన ఫలక్నామ ఎక్స్ప్రెస్ హైదరాబాద్కు అతి కొద్ది సమయంలో చేరుకునే లోపే ఈ సంఘటన జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా పగిడిపల్లి బొమ్మాయిపల్లి కి ఉదయం 11:30 గంటలకు చేరుకుంది. అధికారుల విశ్వసనీయ సమాచారం మేరకు రైలులో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడు ఎస్1 భోగిలో ఫోన్ బ్యాటరీ చార్జింగ్ వద్ద నిలుచోని సిగరెట్ తాగుతున్న సమయంలో ఎస్1లో మంటలు చెలరేగాయని,దీంతో అప్రమత్తమైన ప్రయాణికులు, రైల్వే సిబ్బంది ట్రైన్ నిలుపుదల చేసి ప్రయాణికులను ఐదు భోగిలనుండి సురక్షిత ప్రాంతాలకు చేర్చి, మంటలకు అంటుకున్న ఎస్1,ఎస్2,ఎస్ 3,ఎస్ 4 ఎస్ 5 పూర్తిగా,(ఎస్6 ) పాక్షికంగా కాలిపోవడంతో ఆరు భోగిలను విడదీసినట్లు అధికారులు చెప్పారు. ఈ విషయాన్ని తెలుసుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి సంఘటన స్థలానికి వెళ్లి రైల్వే అధికారులకు, ఫైర్ సిబ్బందికి తెలియజేసి సహాయక చర్యలు చేపట్టారు. ఫలక్నామ ఎక్స్ప్రెస్ రైల్వే సంఘటనను తెలుసుకున్న రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని తమ సిబ్బందిని అప్రమత్తం చేసి ఫలక్నామా ఎక్స్ప్రెస్ ను సికింద్రాబాద్కు పంపించి, ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చారు. ఫలక్నామ ఎక్స్ప్రెస్ సంఘటనలో ఆరు భోగిలు కాలిపోవడం, ఇది చార్జింగ్ పాయింట్ వద్ద సిగరెట్ తాగిన వ్యక్తి మానవ తప్పిదమా లేక ఎవరైనా అగంతకులు చేసిన తప్పిదమా,ఇటీవల ఓ అగంతకుడు గత నాలుగు రోజుల క్రితం సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ కు వచ్చిన బెదిరింపు లేక కు సంబంధమా అనే కోణాలపై రైల్వే అధికారులు, ఉన్నతశ్రేణి పోలీస్ అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. ఏది ఏమైనా కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో పెద్ద ఎత్తున రైలు ప్రమాదం తప్పడంతో రైల్వే ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## రైలు ప్రమాద బాధితులకు మైనారిటీ గురుకుల పాఠశాల భువనగిరి వారి సహాయక చర్యలు



**భువనగిరి, జూలై 7 (వాయిస్ టుడే ప్రతినిధి):** పగడిపల్లి నల్గొండ- సికింద్రాబాద్ రైల్వే ట్రాక్ పై ఫలక్ నామ ఎక్స్ప్రెస్ లో మంటలు చెలరేగిన ఘటన ను దగ్గర లో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల భువనగిరి ప్రిన్సిపాల్ శ్రీకాంత్ గుర్తించి మీడియా అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అలాగే వారి పాఠశాల టీచర్లు,విద్యార్థులు వెంటనే స్పందించి ప్రయాణికులను రైలు నుండి జాగ్రత్తగా దింపి వారికి సహాయక చర్యలు అందించి వారందరిని మైనారిటీ పాఠశాలకు చేర్చి మంచినీరు, పిల్లలకు పాలు, బిస్కెట్ లను అందించి ఆటోలో హైవే వరకు చేర్చటం, అలాగే మిగిలిన ప్రయాణికులకు,పోలీసులకు మరియు సహాయక సిబ్బంది కి భోజనం వసతి కూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా సంఘటన స్థలానికి వెళ్ళిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ,ఆర్.డి.ఓ భూపాల్ రెడ్డి మైనారిటీ సంక్షేమ అధికారి పి. యాదయ్య,ఇతర పోలీసు అధికారులు, ప్రయాణికులు పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం 8 జూలై 2023

# మెరుగైన వైద్య సేవలు అందిస్తే ఓపి, డెలివరీలు పెరుగుతాయి

-మెరుగైన వైద్య సేవలు అందిస్తే ఓపి, డెలివరీలు పెరుగుతాయి

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించేలా వైద్యులు పనిచేయాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**రాజన్న సిరిసిల్ల, జూన్ 7 (వాయిస్ టుడే):** అన్ని ప్రభుత్వాసుపత్రులలో కార్పొరేట్ కు దీటుగా పరికరాలను సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నందున వైద్యులు వైద్య సిబ్బంది డెలివరీ ల సంఖ్య ను పెచడంతో పాటు ఔట్ పేషెంట్ సేవల సంఖ్య పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యాధికారులు, సిబ్బంది ని అదేశించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల ఔట్ పేషంట్ లు, డెలివరీలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వైద్యాధికారులు హెల్త్ సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు.ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు గర్భిణీలకు స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు వీలుగా ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి , వేములవాడ ఏరియా ఆసుపత్రులలో పైలట్ ప్రాజెక్టుగా పిఆర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు.జిల్లా ఆస్పత్రిలో 8, వేములవాడ ఏరియా ఆసుపత్రిలో 5 మంది హెల్త్ సూపర్వైజర్లను పిఆర్ ఓ బాధ్యతల నిర్వహణ కోసంమెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ లుగా నియమిస్తున్నట్లు తెలిపారు.దీనివల్ల సర్వీస్ డెలివరీలో నాణ్యత వేగం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకంపెరుగుతుందన్నారు. మొదట ప్రసూతి సేవలకు ఈ పిఆర్ వ్యవస్థను అమలు చేస్తామన్నారు. దశల వారీగా అన్ని విభాగాలకు అమలు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. వారం పాటు ట్రయల్ రన్ నిర్వహించి లోటుపాట్లను సమీక్షించుకుంటూ పూర్తిస్థాయిలో మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ సేవలు గర్భిణులకు అందేలా చూస్తామన్నారు.సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సుమన్ మోహన్ రావు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మురళీధర్ రావు, మెటర్నిటీ ప్రోగ్రాం అధికారి డా.మహేష్, ఆర్ఎంఓ డా.సంతోష్, వేములవాడ ఆసుపత్రి ఇంఛార్జి పర్యవేక్షకులు డా.సంతోష్,హెల్త్ సూపర్వైజర్లు, నర్సింగ్ విద్యార్థినిలు, సెక్యూరిటీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించాలి కలెక్టర్ ...



**కామారెడ్డి జిల్లా: జులై (వాయిస్ టుడే ప్రతినిధి):** ధరణిలో వచ్చిన దరఖాస్తులను తాసిల్దార్లు సత్వరమే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడారు. ధరణిలో దరఖాస్తులు పెండింగ్లో లేకుండా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, బాన్సువాడ ఆర్ డి ఓ రాజా గౌడ్, ఏవో రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

## మినీ గురుకులం సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కామారెడ్డి జిల్లా: జులై07 (వాయిస్ టుడే ప్రతినిధి):** మాచారెడ్డి మండల కేంద్రంలోని మినీ గురుకులాన్ని నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ నాయక్ మాట్లాడుతూ ఈ గురుకులంలో కనీసం రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేరని పూర్తిగా కాంట్రాక్ట్ వాళ్లతోనే నడుస్తుందని రెండు రోజుల క్రితం నిఖిత అనే అమ్మాయి వసతి గృహ ప్రాంగణంలో పాముకాటుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహం నుంచి మండల గారికి ఫోన్ చేసి వసతి గృహానికి పిలిపించారు ఆ అమ్మాయి ప్రాణం పోయి ఉంటే ఎవరు బాధ్యులయ్యేవారని ఆగ్రహించారు. వసతి గృహంలో బాత్రూంలు పూర్తిగా దుర్గందాన్ని వెదజల్లుతున్నాయని, మురికి నీరు పూర్తిగా వసతి గృహం అనుకొనే ప్రవహిస్తుందని,సీసీ కెమెరాలు సైతం పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 12 శాతం రిజర్వేషన్ లని ఉదరగొట్టిన ప్రభుత్వం రిజర్వేషన్ లు దేవుడెరుగు కనీసం వసతి గృహాలను సక్రమంగా నడపడంలో సైతం విఫలమైతుందన్నారు. పైన నిర్లక్ష్య ధోరణికి ఇదే నిదర్శనం అని ఆగ్రహించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఇలా ఉంటే ఏ ముఖం పెట్టుకొని విద్యా సంబరాలు చేశారని ఆగ్రహించారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చందు, జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్ సెల్ జిల్లా అధ్యక్షులు నౌసిలాల్ రాజశేఖర్ భూక్య రాజు లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

బి: పుల్కల్ ఎంపిటిసి శ్రీనివాస్ చారి



**పుల్కల్:** రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలలో ఉన్న చిన్నపిల్లలకు గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను నియమించింది అట్టి అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలకు విద్యా నేర్పించడంతోపాటు గ్రామంలో ఉన్న బాలింతలకు .గర్భవతులకు .ప్రతిరోజు నాణ్యతతో కూడిన పాలు. గుడ్లు. బాలామృతం. చిన్నపిల్లలకు నాణ్యత గల పౌష్టికాహారం అందజేయడం జరుగుతుంది. దీన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన .ఎన్ ఎస్ యు ఐ నాయకులు అంగన్వాడి కేంద్రాలలో తిరుగుతూ అట్టి కేంద్రాలలో నాణ్యతలేని సరుకులు అందిస్తున్నారని అట్టి సరుకులను తిన్న అన్యం పుణ్యం ఎరుగని పసిపాపలకు సరఫరా చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని .ఎన్ ఎస్ యు ఐ నాయకులు అనడం ఎంతవరకు సమంజసం అని పుల్కల్ ఎంపిటిసి శ్రీనివాస్ చారి తీవ్రంగా మండిపడ్డారు శుక్రవారం నాడు పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న నాలుగు అంగన్వాడి కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ .ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యతతో కూడిన సరుకులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు లేనిపోని తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు ఒకరిపై ఆరోపణలు చేసే ముందు నిజాలను తెలుసుకొని పూర్తి ఆధారాలతో విమర్శించాలన్నారు ఇకముందు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే తాము చూస్తూ ఊరుకోబోమని ఆయన తీవ్రంగా మండిపడ్డారు మీకు దమ్ము ధైర్యం ఉంటే చర్చలు పెట్టి ఆధారాలు చూపించాలన్నారు తాము చర్చలకు ఎప్పుడైనా ఎక్కడికైనా రావడానికకి సిద్ధంగా ఉన్నామన్నారు ఇకముందు తప్పుడు ఆరోపణలు చేస్తే మాత్రం తాము చూస్తూ ఊరుకోబోమన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మహేష్ బాబు టిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ యూత్ అధ్యక్షులు మహమ్మద్ అబిక్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లోకేష్ నాయకులు రాజారాం మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సర్టిఫికెట్స్ ప్రదానం చేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

ఆశా కార్యకర్తలకు సర్టిఫికెట్స్ ప్రదానం



**కరీంనగర్ జూలై 07(వాయిస్ టుడే):** స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ హాలులో ఆశా కార్యకర్తల మొదటి బ్యాచ్ గృహంలో పసిబిడ్డ సంరక్షణ గురించిన 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ ఆశా కార్యకర్తలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.లలితాదేవి శిక్షణ కోర్స్ పూర్తి చేసిన సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ..ఆశా కార్యకర్తలు గృహంలో సందర్శన సందర్భంగా పసిబిడ్డల అనారోగ్యం గూర్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, వారికి స్వస్థత చేకూరే విధంగా సేవలందించాలన్నారు. శిశు మరణాల రేటును తగ్గించుటకు ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఓడీటీటీ డాక్టర్ రాజగోపాల్ రావు, శిక్షకులు పుష్ప, రాజగోపాల్, రవీందర్ రెడ్డి, లక్ష్మి, సులోచన, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యలను మానుకోవాలంటూ ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



**చిగురుమామిడి (వాయిస్ టుడే):** కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ అనర్హత స్టేపిటిషన్ ను గుజరాత్ హైకోర్టు తిరస్కరించడమనేది రాజకీయ కుట్రలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ చర్యగా భావిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... దేశ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ, దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత రాహుల్ గాంధీ కుటుంబానిదంటూ, ఈ నేపథ్యంలో దేశంలో అత్యంత ప్రజాధరణ పొందుతున్న రాహుల్ గాంధీని రాజకీయపరంగా ఇబ్బందులు పెట్టాలనే ఒక దురుద్దేశ్యంతో కక్ష్యపూరిత చర్యలకు పాల్పడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ జనాదరణను ఓర్వలేకనే మోడీ ప్రభుత్వం రాజకీయ పన్నాగంతో ఆయనను పార్లమెంట్ కు రాకుండా అడ్డుకుంటుందని, దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీని రాజకీయంగా ఇబ్బందులు పెట్టాలనుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమైన పద్ధతిగా భావిస్తున్నామని, ఇదంతా దేశ ప్రజలు గమనిస్తున్నారని ఆరోపిస్తూ రానున్న రోజుల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, నాయకులు గాజపాక సునీల్, పోలు శ్రీనివాస్, ఐరెడ్డి రాజిరెడ్డి, బండ సంపతి, భగవాన్ రెడ్డి, భగవాన్ ప్రసాద్, చంచల ప్రభాకర్, బాలకృష్ణమాచారి, వెంకటేష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మార్పీఎస్ జిల్లా నూతన అధ్యక్షులుగా భూమయ్య..



**కామారెడ్డి జిల్లా: జూలై07 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన భూమయ్య, ఎం.ఈ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సలేంద్ర బాబురావు, ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టి ఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య మాట్లాడారు కామారెడ్డి జిల్లాలో ఉన్న దళితులందరికీ రెండో విడతలో దళిత బంధు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, రాజలింగం, జుక్కల్ నియోజకవర్గం నుంచి యాదవ్, మండల అధ్యక్షులు సర్వగల రవీందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం మూడవ వార్షికోత్సవ వేడుకలు

ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్లు అనంతరెడ్డి, హరి శంకర్ రెడ్డి



**పిర్జాదిగూడ, జులై 07 (వాయిస్ టుడే):** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి,స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్ యంపల్ల అనంతరెడ్డి,25వ డివిజన్ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి పాల్గొని శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ అనంతరెడ్డి మాట్లాడుతూ ప్రశాంత్ నగర్ కాలనీలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఏడు సంవత్సరాల క్రితం కాలనీవాసులు, కమిటీ సభ్యులు నిర్మించారని గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల విందుగా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు కాలనీవాసులకు అభినందనలు తెలుపుతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కమిటీ సభ్యులు బుర్ర వెంకటేష్ గౌడ్,పాశం నరేందర్ రెడ్డి,కవ్వం లక్ష్మారెడ్డి,శ్రీరాం సురేష్,ఎం రాజ్ కుమార్ రెడ్డి,అంకె బాలగౌడ్,24వ డివిజన్ నాయకులు,వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి,సంగారెడ్డి, శంకర్ రెడ్డి,వెంకటేశం,శ్రీ రాములు,సతీష్,ఝాన్సీ,మానస,శారద ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం..

యువ పోరాట యాత్రకు తరలిన ముత్యాల మల్లేష్ యాదవ్...



సైదాపూర్ (వాయిస్ టుడే ):రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ లో నిర్వహించిన యువ పోరాట యాత్రకు సైదాపూర్ మండలం నుండి పెద్ద ఎత్తున యువకులను తీసుకొని మద్దతుగా తరలి వెళ్లి శివసేన రెడ్డికి ఘన స్వాగతం పలికినట్లు చెప్పారు.అనంతరం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి చేపట్టిన యువ పోరాట యాత్రకు యువత నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు.ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు దేశ,రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ పెరుగుతుందని, పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఉత్సాహంతో ఉన్నారన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ దినదిన పూర్వ వైభవం సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పోతరాజు రాములు, మధుకర్ యాదవ్, రవీందర్, శ్రీనాథ్, పోలు కార్తీక్, గుర్రం శ్రీనివాస్,కుదర ఈశ్వరయ్య, ప్రశాంత్,అరుణ్,మాచర్ల లక్ష్మణ్, గుండేటి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ అనర్హత పై స్టే కోసం వేసిన పిటిషన్‌ను తిరస్కరణ

కాంగ్రెస్ నాయకులు నిరసన



**వేములవాడ, జులై 7 (వాయిస్ టుడే):** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అనర్హత పై స్టే కోసం వేసిన పిటిషన్ ను గుజరాత్ హై కోర్ట్ విచారణకు స్వీకరించకుండా తిరస్కరించడానికి నివసిస్తూ ఈరోజు వేములవాడ పట్టణంలో కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ బ్రిడ్జి ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను ఇలా అణిచివేయడం చూస్తే సహించమని వారన్నారు. ఈరోజు గుజరాత్ కోర్టులు బిజెపి కార్యాలయాలు అయినాయని ప్రజల అనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి మాట్లాడుతూ యువత అంతా రాహుల్ గాంధీ వైపు ఉన్నారని రాహుల్ గాంధీని ఎవరు ఏమి చేయలేరని ఆయన అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఒంటరి కాదని రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలందరూ ఉన్నారని. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర అశేష స్పందన రావడం వల్ల ఈ బిజెపి ప్రభుత్వ జీర్ణించుకోలేక రాహుల్ గాంధీని ఇబ్బంది పెట్టడం చేస్తున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ద్వారయంలో కలెక్టరేట్ ముందు నిరసన

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలి




**రాజన్న సిరిసిల్ల, జులై 7 (వాయిస్ టుడే):** రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజన వంట కార్మికుల ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పెంచిన వేతనాలు వెంటనే అమలు చేయాలంటూ ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల మల్లేశం, మధ్యాహ్న భోజనం జిల్లా కన్వీనర్ ఈషం లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, పవర్ లోన్ జిల్లా కార్యదర్శి పంతం రవి, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వేణు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# దోమకొండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

## పారిశుద్ధ కార్మికుల ధర్నాలో పాల్గొన్నా మాజీమంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్.....

**కామారెడ్డి జిల్లా:జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తొలి భూపోరాటానికి నాంది పలికిన తెలంగాణ వీర వనిత, తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అన్నారు. వెట్టి చాకిరి విముక్తి కోసం రజా కార్లపై పోరాడి తన సర్వస్వాన్ని త్యాగం చేసిన ఐలమ్మ ను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. రజక కులస్తులు ఐక్యమత్యంగా ఉండి రాజకీయాల్లో ఎదగాలని సూచించారు.ముఖ్యంగా యువత చదువుపై దృష్టి పెట్టి ఉద్యోగాల సాధనలో ముందుండాలని రాజకీయాల్లో సైతం ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి రాగానే రజకులను గుర్తించి వారి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతాము కెసిఆర్ రజకులకు కూడా రజక బంధు ప్రకటించి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. అలాగే ఇన్సూరెన్స్ కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే



పరిశుద్ధ కార్మికుల దీక్షలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. పారిశుధ్య కార్మికుల చేత పని చేయించుకోవడానికి ఉన్నంత ఆత్రుత కార్మికుల జీతాల చెల్లింపు వారి సమస్యలు తీర్చడంలో అధికార యంత్రాంగం ఏమాత్రం కనికరం లేకుండా పనిచేస్తుందని ఆరోపించారు. బానిస లాగా పనిచేస్తున్నారని, మూడు సంవత్సరాలు, రెండు సంవత్సరాలు, ఆరు నెలలు, స్వచ్ఛభారత్ కార్మికులకు, వేతనాలు చెల్లించడం లేదని, అన్నారు పంచాయతీ ఆదాయంలో, 60 శాతం జీతాలకు చెల్లించిన తర్వాతే, అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నారు. వారి సమస్యలు పరిష్కరించే వరకు వారికి మా మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, దోమకొండ మండల అధ్యక్షులు అనంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, సీనియర్ నాయకులు అబ్రబోయిన స్వామి,ఆశబోయిన శ్రీను, నాగారపు లింగం, గోపాల్ రెడ్డి, బాలరాజ్ రమేష్, మధు, ప్రసాద్, రాములు, శ్రీహరి, ముత్యంపేట శ్రీను తతిదరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతి పై విచారణ జరిపించాలి

**అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవడంలో కమిషనర్, మేయర్ విఫలం**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**



**కరీంనగర్, జులై 07 (వాయిస్ టుడే):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఇంజనీరింగ్ విభాగం పూర్తిగా అవినీతి అక్రమాలకు అడ్డంగా మారిందని ఈ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న పనులలో చేతులకు పైసలు ముట్టందే ఏ బిల్లు ఇవ్వడం లేదని దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఈ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవడంలో కమీషనర్ మేయర్ విఫలం చెందాడని ఆరోపించారు. నాణ్యత ప్రమాణాలు చెక్ చేయాల్సినటువంటి ఇంజనీరింగ్ విభాగం ఏది పట్టించుకోకుండా ఇష్టం వచ్చినవారికి బిల్లులు ఇస్తూ అధికారికంగా దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో అధికారుల మధ్య విభేదాల వల్ల ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారని ఇంత జరుగుతున్న కమిషనర్,మేయర్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అంచనాలకు విరుద్ధంగా బిల్లులు తోటి ఉద్యోగులను చేయాలని కొందరు పై ఉన్నతస్థాయి అధికారులు చెప్పడం వల్ల బిల్లులు చేయడం కోసం అధికారులు సతమతమవుతున్నారని అన్నారు. ఉన్నతాధికారుల మాటలను కూడా కొందరు ఉన్నత స్థాయి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినట్లు పనులు చేస్తున్న పనుల నాణ్యాత నుచెక్ చేయవలసిన ఇంజనీరింగ్ శాఖ ఏది చేయకుండా బిల్లులు ఇస్తున్నారని దీనిపై %జుచీజ%కి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. కొందరు కిందిస్థాయి అధికారులు తమ మాట వినకుంటే ఏసీబీకి పట్టిస్తామని ఉన్నత అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అవినీతికి అడ్డుకట్ట వేయాల్సిన అధికారులే ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేస్తూ ఈ విధంగా దోపిడీకి పాల్పడడం చూస్తుంటే నగరపాలక సంస్థలో ఎంత అవినీతి జరుగుతుందో అర్థమవుతుందన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై కరీంనగర్ నగరంలో జరిగిన స్మార్ట్ సిటీ పనులపై ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆందోళన చేస్తుందని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

# మధ్యహన భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూలై 07:** మధ్య హన భోజన కార్మికులు, ఏఐటియూసి అనుబంధ మధ్యహన భోజన పథకం కార్మిక సంఘం ఆధ్వర్యంలో, రాష్ర పిలుపులో భాగంగా ఈ రోజు తేది. 7.7.2023 జిల్లానిర్మల్ కలెక్టర్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కా. భూక్య రమేష్, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం క్రింద వివరించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. 1.రాష్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్తగ ప్రకటించిన మెను , మధ్యహన భోజన కార్మికులకు శాపంగ మారింది అని అన్నారు. సాంబారు అని, విజిటెబుల్ కర్రీ లు వండి పెట్టి మంటే ఎట్లా పెట్టేది, వారు పదవ తరగతి ప్రతి విద్యార్థి కి ?.8/, ప్రాథమిక విద్యార్థికి.5/- ఇస్తే ఎట్లా వండేది.ప్రస్తుతం నిత్యవసరాల ధరలు రోజు వారిగా పెరుగు చున్న పరిస్థితి లో ఇది సాధ్యం కాదు, కావున మేము డిమాండ్ చేసేది. ?.25/ ప్రతి విద్యార్థికి ఇవ్వాలి లేదా పెరిగే ధరలకు అనుగు ణంగ చెల్లించాలి.

2.పెండింగులోని 09 నెలల బిల్లులు వెంటనే విడుదల చేయాలి, 3.కోడి గ్రుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలి. 4.జీవో 8/2023 ప్రకారం?.3000/- చెల్లిం చాలి ఏరియర్స్ చెల్లించాలి. 5.ప్రమాద భీమా, పి. యఫ్, ఇయస్ఐలు కల్పించాలి 6.కేరళ రాష్ట్రంలో ప్రతి




మధ్యహన భోజన కార్మికులకు.600/- రోజు వారి చెల్లించుచున్నారు.కావున ఇక్కడ కూడ చెల్లించాలి. 7.పెన్షన్.10, 000/ చెల్లించాలి. 8.ప్రభుత్వం నిత్యావసర వస్తువులు,గ్యాస్ సిలిండర్ లు,కోడి గుడ్డు లు సరఫరా చేయాలి 9.?.26, 000/- కనీస వేతనాలు చెల్లించాలి, ప్రభుత్వ ఉద్యోగులుగ గుర్తించాలి అని అన్నారు

10.ఈ సమస్యలపై స్పందించని పక్షంలో ఈ నెల 10 నుండి నిరవధిక సమ్మె చేస్తామని తెలియజేశారు. 11.తేది.13.7.2023న ఇందిరా పార్క్ హైదరాబాద్‌లో జరుగు మహ ధర్నా ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాభూక్య రమేష్, గౌరవ అధ్యక్షులు, కా. మునవ్వ, జిల్లా అధ్యక్షులు. కా. సిహెచ్ లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి. కా. మల్లేష్, ముధోల్, సోన్, కా.లక్ష్మి, మేము. కా హంస, సారంగాపూర్ కా. సాయర్, కా.భాగ్య,,లక్ష్మన్ చందా కా. నర్సవ్వ,కానూరు కా.పద్మ, బాసర కా.సుల్తాన బేగం కార్మికులు జిల్లా నలుమూలల నుండి వచ్చి పాల్గొన్నారు.



# కాళేశ్వరం జలాలను శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోకి విడుదల చేసిన స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి

**నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూలై 07:** పునరుజ్జీవ పథకం లో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వరద కాలువ ద్వారా చేరుకున్న గోదావరి జలాలను ముప్కాల్ పంప్ హౌజ్ ద్వారా ప్రాజెక్ట్ లోకి కాళేశ్వరం నీళ్ళను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, లు విడుదల చేశారు. అంతకుముందు గోదారమ్మ కు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాజి రెడ్డి గోవర్ధన్,రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, రేఖా నాయక్,ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వస్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి




**నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూలై 07:** ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రం కార్యాలయం ముందు జిల్లా ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు జీతాలు పెంచాలని, పర్మినెంట్ చెయ్యాలి సీఐటీయూ జిల్లా కార్యదర్శిలు బొమ్మెన సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జిల్లా,మండల పరిషత్ ప్రభుత్వ పఠశాల పరిధిలో గత 40 సంవత్సరాలుగా నెలకు రూ.5 నుండి నేటికీ రూ. 5200/- నిర్ణీత వేతనంపై పూర్తిస్థాయి పని గంటలు పాఠశాలలో స్వీపర్గగా పనిచేయుచున్నారు.ఈ జీతాలతో మా కుటుంబ పోషణకు సరిపోవడం లేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుపడతాయి అంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది.ఆంధ్ర ప్రదేశ్ లో రూ.19000 ఇస్తున్నారు కానీ అతి గతి లేదు.ఇది చాలా దుర్మార్గం.గత 30,40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న జిల్లా ,మండల పరిషత్ స్కూల్ స్వీపర్లను రెగ్యులర్ చేయాలి.కనీస వేతన మంజూరు చేయాలి. బేషరతుగా అందర్నీ రెగ్యులర్ చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.అర్హతను బట్టి స్వీపర అందర్నీ ప్రమోషన్స్ ఇచ్చి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్,అటెండర్ పోస్టుల్లో భర్తీ చేయాలి. శ్రీ ఏవీఎస్ రెడ్డి హైపవర్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలి.10వ %ూ=జ% సిఫారసులు అమలు చేయాలి. 2014 జూన్ 2 వరకు పనిచేస్తున్న స్వీపర్ల రెగ్యులర్ చేయాలి. లాస్ట్ గ్రేడ్ పే స్కేలు అమలుచేయాలి.61సంవత్సరం నుండి రిటైర్డ్ అయిన స్వీపర్లకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించి, పెన్షన్ రూ.10500/- ఇవ్వాలి.చనిపోయిన స్వీపర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశంకల్పించాలనీ కోసం దశల వారీగా పోరాటాలు చేద్దామని తీర్మానం చేశారు.4 జిల్లాలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశం లో నిర్మల్ జిల్లా అద్యక్షులు మమ్మద్ హుస్సేన్ ఉపాధ్యక్షులు డి బాబు ప్రధాన కార్యదర్శి సత్తన్న సహాయ కార్యదర్శి గంగన్న కోశాధికారి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు..!: మేయర్ సునీల్



కరీంనగర్ జూలై 07(వాయిస్ టుడే )బండి సంజయ్ 4 సంవత్సరాల ఎంపీ పదవి కాలంలో కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేయకుండ.. ఓటు వేసి గెలిపించిన ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు మండిపడ్డారు. నగరంలోని స్థానిక ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గతంలో వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో ప్రారంభించిన పనులు మాత్రమే ఇప్పటి. వరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరుగుతున్నాయని తెలిపారు. ఎనోచ్ 563 జగిత్యాల నుంచి వరంగల్ హైవే లైన్ను 2016 లోనే సాంక్షన్ అయి, టెండర్లు పూర్తయి భూసేకరణ జరిగి పనులు కొనసాగుతున్నాయన్నారు. వినోద్ కుమార్ ఎంపీగా పని చేసిన కాలంలో ప్రారంభం చేసిన ఎన్హెచ్ 563 రహదారి పనులను ఇప్పటి ఎంపీ. బండి సంజయ్ ప్రధాన మంత్రి మోడీ చేతుల మీదుగా ప్రారంభించే ప్రయత్నం చేయడం చాలా సిగ్గు చేటన్నారు. కరీంనగర్ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఉంటే కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేక ఫ్యాకేజీ, శామీపేట ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రక్షణ శాఖ భూములను కేటాయించేలా ప్రధాని మోడీతో ప్రకటించి ప్రజల రుణం తీర్చుకోవాలని డిమాండ్ చేశారు. గెలిపించిన ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని అందించడం మీ భాధ్యత అని, ఆ బాధ్యతను నెరవేర్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్పోరేటర్లు నేతికుంట యాదయ్య, కంసాల శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, గుగ్గిల్ల జయశ్రీ శ్రీనివాస్, గందె మాధవి మహేష్, వాల రమణ రావు. కోటగిరి భూమాగౌడ్, ఎదుల్ల రాజశేఖర్, జంగిలి సాగర్, నక్క పద్మ కృష్ణ, లెక్కల స్వప్న వేణు. బీఆర్ఎస్ నాయకులు కరీం, అనిల్, హామీద్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం


**కరీంనగర్:** రాహుల్ గాంధీ అనర్హతపై స్టే కోసం వేసిన పిటిషన్ ను గుజరాత్ హైకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో కావాలని అధికారాన్ని ఉపయోగించుకొని బీజేపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా చౌక్ వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభు త్వం లక్షల కోట్లు లాభం చేస్తున్నదాన్ని పార్లమెంటు లో రాహుల్ గాంధీ నిలదీస్తే సమాధానం చెప్పకుం డా అధికారాన్ని అడ్డుపెట్టుకొని కక్ష సాధింపు చర్యల కు పాల్పడుతు న్నారని అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల నుంచి దేశ వ్యాప్తంగా వస్తున్న ఆదరణను చూసి. తట్టుకోలేక మోడీ ప్రభుత్వం కుట్రలు కుతం త్రాలకు పాల్పడుతుం దని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాబోయేది కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అని, తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో శ్రవణ్ నాయక్, ఎండీ తాజ్, సమద్ నవాబ్ శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, బత్తిని చంద్రయ్య గౌడ్, గడ్డం విలాస్ రెడ్డి, దన్న సింగ్, ఎండీ చాంద్, షబానా మహమ్మద్, ముల్కల కవిత తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల పట్టాల పంపిణీ చేసిన జాజల సురేందర్...



**కామారెడ్డి జిల్లా:జులై 07 (వాయిస్ టుడే ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గోగుల్ తాండ గ్రామములో పోడు భూముల పట్టాల పంపిణీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజల సురేందర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లలిత లింబద్రి మాట్లడుతూ తెలంగాణా రాష్ట్రం వచ్చిన తర్వాత తండాలను నూతన గ్రామ పంచాయతీ ఏర్పటు చేసిందుకు సీఎం కేసీఆర్కు ఎమ్మెల్యే సురేందర్ కు ప్రత్యేక ధాన్య వాదాలు, కృత్షతలు తెలిపారు.త్వరలో నూతన గ్రామ పంచాయతీ కూడా పూర్తి కావడం జరుగుతుందనీ తెలిపారు. ఇంతకు ముందు మా తండాలో ఎదైనా సమస్య ఉంటే పోసానిపెట్ గ్రామానికి వెళ్లి మా భాధ చెప్పుకునే వారిమి అని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించుకున్న తర్వాత నీలు, నిధులు, నియామకాలు సాధించుకోవడం జరిగిందని. ఎన్నో సంవత్సరంల నుండి గిరిజన బిడ్డలు పోడు భూములతో బాధపడుతున్నటువంటి వారి సమస్యలను సీఎం కేసీఆర్ పోడు భూమి పట్టాలనివ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాతే తండాలను ఎవరు పట్టించుకోలేదని. తండాలను గ్రామపంచాయతీగా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. తండాలో గ్రామపంచాయతీ లేనప్పుడు పక్కన ఉన్న గ్రామాలకు నాలుగు కిలోమీటర్ల నడుచుకుంటూ వెళ్లి వచ్చేవారని తెలిపారు. ఇప్పుడు అలాంటి సమస్య లేదని తెలియజేశారు. గోగుల్ తండా గ్రామపంచాయతీకి కోటి 20 లక్షలతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత లింబద్రి,ఎంపిపి దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు ,ఉప సర్పంచ్ తిరుపతి, ఎంపిటిసి ప్రవీణ్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు అధికారులు గొగుల్ తాండ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ జులై7:(వాయిస్ టుడే):** సుల్తానాబాద్ మండలం నర్సయ్యపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లీ పట్నాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటూ మొక్కలు చెల్లించడం జరిగింది అనంతరం ముదిరాజ్ కులస్తులు బోనం చెల్లించి అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు,పిఎసిఎస్ ఛైర్మెన్ జూపల్లి సందీప్ రావు,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య,కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి,తాళ్లపెల్లి మనోజ్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుమల్ రావు,పసెడ్ల తిరుపతి, గన్నెబొయిన తిరుపతి,సంతోష్ రావు,కుమార్, శ్రీకాంత్, సంపత్, రాజేష్, అశోక్ రావు,ఎంపీటీసీ శీలం శంకర్,చీకటి పోచాలు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలపై ఆర్టీవో ఆఫీస్ ముందు ధర్నా



ఈరోజు ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆర్డిఓ ఆఫీసుల ముందు ధర్నాలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రధానంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న తొమ్మిది నెలల బకాయిలను చెల్లించాలని, 18 నెలల పెరిగిన బకాయి వేతనాన్ని చెల్లించాలని, నిత్యవసర వస్తువులను, కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, ఇన్సూరెన్స్ ,పిఎఫ్ ,ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న, ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని అన్నారు. రెండు నెలలుగా కార్మికుల ఆందోళన చేస్తుంటే స్పందించని ప్రభుత్వం డీఈవోల ద్వారా జిల్లా అధికార యంత్రాంగం ద్వారా సమ్మెను విచ్చిన్నం చేయడానికి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. బిల్లును వచ్చేంతవరకు సమ్మె ఈనెల 10 నుండి యధావిధిగా కొనసాగుతుందని తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి నర్సింగరావు జిల్లా నాయకులు పిన్నెల హను మాన్లు గంగాధర్ బాబురావు నాగలక్ష్మి, గంగమణి స్వరూప కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కంది పంట విత్తన శుద్ధి

**నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూలై 07:** సొన్ గ్రామం లో రైతులకు కంది పంట విత్తన శు ద్ధి చేసి ,విత్తన శుద్ధి ఉపయోగాలు వివరించడం జరిగింది. నత్రజని స్థిరికరిచే రైజోబియాం బాక్టీరియా థ్తో కిలో విత్తనానికి 50 గ్రా తో కంది విత్తన శుద్ధి చేయడం జరిగింది. విత్తన శుద్ధి చాలా సులభం చాలా తక్కువ ఖర్చుతో సునాయాసంగా విత్తన శుద్ధి చేసుకునే వీలుంది. తెగుళ్లు సోకాక పంటపై మందులు పిచికారి చేసే కంటే, ముందే విత్తనశుద్ధి చేయడం సులువైన పని. దీని వల్ల కూలీ ఖర్చు, శ్రమ, వాతావరణ కాలుష్యం తగ్గుతాయి. పంటకు ఆశించే తెగుళ్లు, నేల నుంచి సంక్రమించే శిలీంద్రాల బారి నుంచి పంటకు పూర్తి రక్షణ ఉంటుంది. విత్తనాలను ద్రవం లేదా పొడితో కలపడం వల్ల విత్తనాలకు రక్షణ కవచం ఏర్పడి, వివిధ దశల్లో వేర్వేరు తెగుళ్లను నివారిస్తుంది.కార్యక్రమంలో రైతు ముత్తన్న మరియు రైతులు పాల్గొన్నారు.

